AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 240 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, ఆదివారం 12-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



నా రాజకీయ ప్రయాణం కష్టాలతో కూడుకున్నది



పంచాయతీ సెక్రెటరీలు కాదు.. ఇకపై డెవలప్‌మెంట్ ఆఫీసర్లు

## బొత్స ఈ మధ్య బాగా ఫోకస్ అవుతున్నారు... ఆయనకు జగన్ నుంచే ప్రాణహాని ఉంది



- తనకు ప్రాణహాని ఉందన్న బొత్స
- జగన్ ను మించి ఎవరైనా ఎదిగితే అంతేనన్న పల్లా శ్రీనివాసరావు
- అవసరమైతే బొత్సకు ప్రభుత్వ భద్రత కల్పిస్తామని హామీ

వైసీపీ సీనియర్ నేత, శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణకు వారి పార్టీ అధినేత జగన్ నుంచే మిగతా 2లో

## ఏపీలో మొట్టమొదటి ఏఐ డేటా సెంటర్ కు శంకుస్థాపన

ఏఐ ఆధారిత డేటా సెంటర్‌తో పాటు కేబుల్ ల్యాండింగ్ స్టేషన్

గ్లోబల్ డిజిటల్ గేట్‌వేగా మారనున్న విశాఖ

16న కర్నూలులో సూపర్ జిఎస్‌టి - సూపర్ సేవింగ్స్ విజయోత్సవ సభ

ప్రధాని మోదీతో పాటు సిఎం, డిప్యూటీ సిఎం, మంత్రి లోకేష్ హాజరు

జిఎస్‌టి సేవింగ్స్‌పై రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు

ఏర్పాట్లపై ఉన్నతస్థాయి అధికారులతో మంత్రుల బృందం సమీక్ష

ఈనెల 16 నుంచి 19 తేదీ వరకు జిల్లా కేంద్రాల్లో గ్రాండ్ జిఎస్టి షాపింగ్ ఫెస్టివల్స్ ఏర్పాటు చేయాలన్న మంత్రుల బృందం

ఈ నెల 16వ తేదీన కర్నూలులో ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ కోరారు.

ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాలి

డేటా సెంటర్ల హబ్ గా విశాఖ

సిఫీ సంస్థ రూ.1500 కోట్ల భారీ పెట్టుబడి

వెయ్యి మందికి పైగా ఉద్యోగ అవకాశాలు

ఈ నెల 16వ తేదీన కర్నూలులో ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ సభను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, మిగతా 2లో

రాష్ట్రంలోనే మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం విశాఖ భవిష్యత్ ప్రగతికి నాంది పలకనుందని భావిస్తున్నారు.



## అప్పుడు రూ. 99లకే "క్వార్టర్" అన్నారు.. ఇప్పుడు 99 పైసలకే ఎకరం భూమి'




- ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చెయ్యాలనే దుర్మార్గపు ఆలోచన చంద్రబాబు చేశారని ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు.
- కాకినాడలో వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమ పోస్టర్‌ను కురసాల కన్నబాబు ఆవిష్కరించారు.

## నోబెల్ శాంతి బహుమబతి ట్రంప్‌కు అంకితం



ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసం తీవ్రంగా ప్రయత్నించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోకు వరించిన పురస్కారం

నోబెల్ శాంతి బహుమతిని బాధల్లో ఉన్న వెనిజువెలా ప్రజలకు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అంకితం చేస్తున్నట్లు పురస్కార విజేత మరియా కొరీనా మచాడో ప్రకటించారు. ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిగతా 2లో

## గాజాలో అమల్లోకి కాల్పుల విరమణ

గాజా ఉత్తర ప్రాంతంలోని స్వస్థలాలకు వెళ్తున్న పాలస్తీనియన్లు

ధ్రువీకరించిన ఇజ్రాయెల్ మిలటరీ



హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ రెండేళ్ల క్రితం గాజాలో ప్రారంభించిన విధ్వంసక యుద్ధం ముగిసిన జాడలు కనిపిస్తు న్నాయి. శుక్రవారం మధ్యాహ్నం నుంచి గాజాలో ప్రశాంత వాతావరణం నెలకొంది. పాలస్తీని యన్లపై కాల్పులు, వైమానిక దాడులు నిలిచిపోయాయి. ఆ ప్రాంతంలో కాల్పుల విరమణ ఒప్పందం మధ్యాహ్నం నుంచి అమల్లోకి వచ్చినట్లు మిగతా 2లో

ఏపీ

## మోడీకి గిఫ్ట్‌గా జూబ్లీహిల్స్‌ను ఇవ్వాలి

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి, బీసీలకు న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు సంబంధించి భాగ్యనగరంలోని 8 జిల్లాల ప్రధాన నాయకులతో సమావేశం నిర్వహించారు.



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి, బీసీలకు న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలకు సంబంధించి మిగతా 2లో

## హైదరాబాద్‌లో అన్ని ఆ బస్సులే

భాగ్యనగరంలో ఎకరం భూమి రూ. 177 కోట్లు పలికిందంటేనే అర్థం చేసుకోవచ్చు: మల్లు భట్టి విక్రమార్క

హైటెక్స్‌లో జరిగిన నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

హైదరాబాద్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మల్లు అన్నారు

హైటెక్స్‌లో ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఇటీవల ప్రభుత్వ వేలంలో ఎకరం ఏకంగా రూ.177 కోట్లు పలకడమే ఇందుకు నిదర్శనమన్నారు.

ఈ సందర్భంగా ఆయన బిల్డర్లను, రియల్టర్లను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు.

ఈ వేలంలో పాల్గొన్న 25 మంది బిల్డర్లు కూడా ఎకరాకు రూ. 150 కోట్ల వరకు కోట్ చేశారని వివరించారు.

"మీరు విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కాకుండా, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలి"

రియల్ ఎస్టేట్ రంగం హైదరాబాద్‌లో వేగంగా దూసుకువెళ్తోంది

ఎలక్ట్రిక్ వాహనాలకు మినహాయింపు కల్పించినట్లు వెల్లడి

హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

విద్య, వైద్యం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాధాన్యత

హైదరాబాద్‌ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చే క్రమంలో డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకువస్తున్నామని, భవిష్యత్తులో హైదరాబాద్ నగరంలో అన్ని ఎలక్ట్రికల్ బస్సులే ఉంటాయని స్పష్టం చేశారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు ఇచ్చామన్నారు.



హైదరాబాద్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైటెక్స్‌లో ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం హైదరాబాద్‌లో మిగతా 2లో

## ఆ రెండు పార్టీలకు కనీస బాధ కూడా లేదు



- బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు స్టే విధించినందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు కనీసం బాధ కూడా లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.
- బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఈ రెండు పార్టీల నేతలు సంబరాలు చేసుకుంటున్నారని విమర్శించారు.
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రభుత్వంపై ద్వేషమా లేక బీసీలపై ప్రేమ లేదో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.

బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు స్టే విధించినందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు కనీసం బాధ కూడా లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మిగతా 2లోం

## పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్తేనే మంచిది



- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టు ను ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లుగా వార్తలు వస్తున్నాయి.
- ఇదే అంశంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లుగా సమాచారం.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల జీవోను, మిగతా 2లో

## నన్ను అంతం చేయాలని కుట్ర

నాపై కొందరు కుట్ర పన్నుతున్నారు: బొత్స సత్యనారాయణ

తనను అంతమొందించేందుకు కుట్ర జరుగుతోందన్న బొత్స సత్యనారాయణ

సిరిమానోత్సవంలో తను పాల్గొన్న వేదిక కూలడంపై అనుమానం వ్యక్తం చేసిన బొత్స

ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్

గవర్నర్, సీఎంలకు లేఖ రాస్తానని వెల్లడి



శాసనమండలి విపక్ష నేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన ఆరోపణలు చేశారు. తనపై వ్యక్తిగత కక్ష పెట్టుకుని అంతమొందించేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని కీలక వ్యాఖ్యలు చేసారు. విజయనగరం అమ్మవారి మిగతా 2లో

## పేర్ని నానికి అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

పేర్ని నాని ప్రజాప్రతినిధా లేక వీధిరౌడీనా..?

సీఐతో పేర్ని నాని దురుసు ప్రవర్తన

పోలీస్ స్టేషన్‌లోకి చొరబడి బెదిరించారంటూ కొల్లు రవీంద్ర ఆగ్రహం

పేర్ని నాని ప్రజాప్రతినిధా లేక వీధి రౌడీనా అని ప్రశ్న

అరాచక శక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే చర్యలు సహించబోమని స్పష్టం



మాజీ మంత్రి పేర్ని నాని ప్రజాప్రతినిధా లేక వీధిరౌడీనా.. మిగతా 2లో

## నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అంకితం

తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ విదరకు వెనెజువెలా హక్కుల కార్యకర్త మరియా కొరీనా మచాడోను ఈ పురస్కారం వరించింది.దీనిపై తాజాగా మచాడో తన సోషల్ మీడియా ఖాతా ద్వారా స్పందిస్తూ ట్రంప్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ పురస్కారాన్ని వెనెజువెలా ప్రజలతోపాటు తమ ఉద్యమానికి మద్దతుగా నిలుస్తున్న డొనాల్డ్ ట్రంప్‌కు అంకితం ఇస్తున్నానని పేర్కొన్నారు.వెనెజువెలా ప్రజల లక్ష్యానికి ట్రంప్ నిర్ణయాత్మకంగా మద్దతిచ్చినందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు మరియా పోస్టులో వెల్లడించారు. వెనెజువెలా ప్రజల పోరాటానికి దక్కిన ఈ గుర్తింపు తమ కర్తవ్యాన్ని ముగించడానికి ఒక ప్రోత్సాహకమని పేర్కొన్నారు. స్వేచ్ఛ పొందేందుకు దోహదపడుతుందన్నారు. విజయానికి చేరువలో ఉన్నామని పేర్కొన్నారు.నేడు గతంలో కంటే ఎక్కువగా, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి అధ్యక్షుడు ట్రంప్, అమెరికా ప్రజలు, లాటిన్ అమెరికా ప్రజలు, ప్రపంచంలోని అన్ని ప్రజాస్వామ్య దేశాలను తమ ప్రధాన మిత్రులుగా విశ్వసిస్తున్నామని వివరించారు. అంతకుముందు నార్వే నోబెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ క్రిస్టియన్ బర్గ్ హార్ప్ విక్సెన్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. శాంతి పురస్కారాన్ని ఇస్తున్న విషయాన్ని ఆమెకు ముందుగానే తెలియజేశారు."నాకు ఈ పురస్కారం రావడం నమ్మలేకపోతున్నాను. మాటలు రావట్లేదు.

## గాజాలో అమల్లోకి కాల్పుల విరమణ

ఇజ్రాయెల్ సైన్యం సైతం ధ్రువీకరించింది. యుద్ధానికి విరామం ఇవ్వడానికి, మిగిలిన బందీలను పాలస్తీనా ఖైదీలతో మార్పిడి చేయడానికి సంబంధించిన ఒప్పందాన్ని ఇజ్రాయెల్ మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు ప్రధాని నెతన్యాహూ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఆర్మీ ఈ మేరకు ప్రకటించడం గమనార్హం. దీంతో, సెంట్రల్ గాజాలోని వాడి గాజాలో గుమికూడిన వేలాది మంది పాలస్తీనియన్లు ఉత్తర ప్రాంతంలోని తమ సొంత నివాసాల దిశగా నడక సాగించారు.

## ఆ రెండు పార్టీలకు కనీస బాధ కూడా లేదు

హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఈ రెండు పార్టీల నేతలు సంబరాలు చేసుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రభుత్వంపై ద్వేషమా లేక బీసీలపై ప్రేమ లేదో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నాయని అన్నారు. బీసీ బిల్లుకు తమ పార్టీ మద్దతు తెలిపిందని, కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యామని చెప్పారు.రిజర్వేషన్లు 50 శాతం దాటొద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని, అందుకే 9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలు చేశారని చెప్పారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నప్పటికీ చేయడం లేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అంశం మొత్తం బీజేపీ చేతిలోనే ఉందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీయే దోషి అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ పార్టీకి బీఆర్ఎస్ మద్దతు ఇస్తోందని ఆరోపించారు.

## పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్తేనే మంచిది

ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు ఇచ్చిన స్టేపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లుగా వార్తలు వస్తున్నాయి.ఇదే అంశంపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లుగా సమాచారం. హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అనుమతించాలని సుప్రీంకోర్టును కోరనున్నారు. మరోవైపు ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైనందున ఇందులో హైకోర్టు జోక్యం సరికాదని తెలంగాణ సర్కార్ అత్యున్నత న్యాయస్థానంలో గట్టిగా వాదనలు వినిపించనుంది.ఈ క్రమంలోనే తెలంగాణాలో బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికల నిర్వహణపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. రిజర్వేషన్ల విషయంలో 50 శాతానికి మించి ముందుకు వెళ్తే దేశంలోని ఏ కోర్టు అయినా అడ్డుపడుతుందని అన్నారు. రాజ్యాంగం, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలను అధిగమించి తప్పులు దొర్లే అవకాశం ఉందని కామెంట్ చేశారు. ఏది ఏమైనా తెలంగాణ ప్రభుత్వం పాత పద్ధతిలోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే మంచిదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## అప్పుడు రూ. 99లకే "క్వార్టర్" అన్నారు.. ఇప్పుడు 99 పైసలకే ఎకరం భూమి'

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చెయ్యాలనే దుర్మార్గపు ఆలోచన చంద్రబాబు చేశారని ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్సార్‌సీపీ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు. కాకినాడలో వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల సేకరణ ఉద్యమ పోస్టర్‌ను కురసాల కన్నబాబు ఆవిష్కరించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ' గత ప్రభుత్వంలో 17 కళాశాలల్ని తీసుకువచ్చి ..ఐదు కళాశాలల్లో అడ్మిషన్లు పూర్తి చేసిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్‌ది. పేదల పక్షాన జగన్... కార్పొరేట్ సంస్థల పక్షాన చంద్రబాబు ఉంటారని ప్రజలకు తెలుసు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. అన్ని వర్గాల నుండి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుకూలంగా మద్దత్తు కూడకట్టాలి నిర్ణయించారు. రచ్చ బండ కార్యక్రమం ద్వారా ప్రజలకు అన్ని విషయాలు తెలియజేస్తాం. మేధావులు,తటస్థుల వద్దకు వెళ్ళి మెడికల్ కళాశాలల్ని అమ్మేయ్యడం ఎంత దుర్మార్గమో చెబుతాం. నిన్న జగన్ పర్యాటనలో ప్రభుత్వ తీరు బ్రిటిష్ పాలనను మించిపోయింది.

## బొత్స ఈ మధ్య బాగా ఫోకస్ అవుతున్నారు... ఆయనకు జగన్ నుంచే ప్రాణహాని ఉంది

ప్రాణహాని ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సంచలన ఆరోపణలు చేశారు. తనకు ప్రాణహాని ఉందని స్వయంగా బొత్స ప్రకటించిన నేపథ్యంలో, ఆయనకు ప్రభుత్వపరంగా పూర్తి భద్రత కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని పల్లా ప్రకటించారు. నేడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బొత్స మాటలను బట్టి చూస్తే, ఆయనకు వైసీపీ నుంచే ముప్పు పొంచి ఉందని స్పష్టమవుతోందని పల్లా అన్నారు."జగన్‌ను మించి వెళ్లినా, పార్టీలో ఆయనకన్నా ఎక్కువ పేరు సంపాదించుకున్నా వారిని అంతం చేయడమే ఆయన నైజం" అని పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. వైఎస్ వివేకానంద రెడ్డిని కూడా ఇదే కారణంగా హత్య చేశారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా, మండలిలో బొత్స పనితీరు బాగా ఫోకస్ అవుతోందని, ఇది చూసి ఓర్వలేకే జగన్ ఆయనపై కక్ష పెంచుకున్నారని అనిపిస్తోందని పల్లా అభిప్రాయపడ్డారు. "బొత్స సత్యనారాయణ అంటే మాకు గౌరవం ఉంది. ఆయన భయపడాల్సిన అవసరం లేదు. మేం ఆయనకు అండగా నిలుస్తాం" అని పల్లా హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ఉన్న మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి పల్లా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో టీసీఎస్, మహేంద్ర, లూలూ, రిలయన్స్, ఎన్టీపీసీ గ్రీన్ టెక్ హైడ్రోజన్, వంటి అనేక కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయంటే సీఎం చంద్రబాబు వల్లే అన్నారు. "విశాఖకు ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ రాబోతోంది. విశాఖలో సిఫి ఏఐకి సంబంధించి ఒక డేటా సెంటర్ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ప్రారభించబోతున్నారు. ఢిల్లీలో గూగూల్ కు చెందిన రైడెన్ తో రూ.87,500 కోట్లతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒప్పందం చేసుకోబోతున్నాం. ప్రసిద్ధి చెందిన డేటా సెంటర్ గా వర్జీనియా ఉంది. చంద్రబాబుపై నమ్మకంతో అనేక పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయి. విశాఖను డేటా హబ్ గా, డేటా వ్యాలీగా ప్రపంచంలోనే ఉన్నతమైన స్థానానికి తీసుకెళ్లబోతున్నాం.

## నా రాజకీయ ప్రయాణం కష్టాలతో కూడుకున్నది

కులం పేరు చెప్పుకుని తాను రాజకీయాల్లోకి రాలేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు.సంగారెడ్డిలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ ఆదేశాల మేరకు 'ఓట్ చోరీ'పై సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. గెలుపోటములు తనను ఏనాడు ప్రభావితం చేయలేదని జగ్గారెడ్డి అన్నారు.ఓడిన నాడు ఏడ్వలేదని.. గెలిచిన నాడు ఎగిరి గంతులేయదేని.. నిత్యం ప్రజల వెంటే ఉన్నాయని జగ్గారెడ్డి పేర్కొన్నారు. తన రాజకీయ ప్రయాణం కష్టాలతో కూడకున్నదని ఎమోషనల్ అయ్యారు. రాత్రుళ్లు పార్టీ జెండాలు కట్టి, పగటిపూట ధర్నాలు చేసి ఎదిగిన చరిత్ర తనది అని అన్నారు. తాను జనం నుంచి వచ్చిన మనిషినని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు. అధికారంలో కోసం ఆ పార్టీ వాళ్లే కొట్లాడుకుంటున్నారని అన్నారు. నా రివ్యూలకు వచ్చే అధికారులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఉన్నతాధికారులు ఏమైనా అంటే తన పేరు వాళ్లకు చెప్పాలని కింది స్థాయి అధికారులతో జగ్గారెడ్డి అన్నారు.

## పంచాయతీ సెక్రెటరీలు కాదు..ఇకపై డెవలప్‌మెంట్ ఆఫీసర్లు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఇక పంచాయతీ సెక్రెటరీ లను పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్లుగా పిలువనున్నారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు.రాష్ట్రంలోని 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లుగా మార్చాలని, ఆదాయం బట్టి పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా విభజించాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణం, ప్రకాశం జిల్లా దొనకొండ వద్ద రూ. 1,200 కోట్లతో బీడీఎల్ ఏర్పాటు చేయబోయే ఫ్యాక్టరీకి , విశాఖలో రూ.87 వేల కోట్లతో మూడు ప్రాంతాల్లో డేటా సెంటర్ల ఏర్పాటుకు, గూగుల్ డేటా సెంటర్‌కు 480 ఎకరాల కేటాయింపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు

# హైదరాబాద్‌లో అన్ని ఆ బస్సులే

వేగంగా దూసుకువెళ్తోందని తెలిపారు. ఇటీవల ప్రభుత్వ వేలంలో ఎకరం ఏకంగా రూ.177 కోట్లు పలకడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ వేలంలో పాల్గొన్న 25 మంది బిల్డర్లు కూడా ఎకరాకు రూ. 150 కోట్ల వరకు కోట్ చేశారని వివరించారు. ఈ సందర్భంగా ఆయన బిల్డర్లను, రియల్టర్లను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు. "మీరు విల్లాలు, హై రైజ్ బిల్డింగులకే పరిమితం కాకుండా, మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలను దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలి" అని డిప్యూటీ సీఎం కోరారు. ప్రతి సంవత్సరం పట్టణ అభివృద్ధికి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్‌లో రూ. 10 వేల కోట్లు కేటాయిస్తున్నామని, చేపట్టిన పనుల ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని భట్టి విక్రమార్క తెలిపారు. సీవరేజీ ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం సుమారు రూ. 11,927 కోట్లు ఖర్చు చేస్తున్నామని, మరో రూ. 13,704 కోట్ల వ్యయంతో పనులు ప్రతిపాదనలో ఉన్నాయని, మొత్తం రూ. 25,631 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి నేషనల్ హైవేను కలుపుతూ రూ. 1,487 కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నామని తెలిపారు. రక్షణ శాఖ భూములను వినియోగించుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీలో కేంద్ర డిఫెన్స్ మంత్రిని ఒప్పించి అనుమతి సాధించారని పేర్కొన్నారు. షామీర్‌పేటలో రూ. 3,619 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నామని వివరించారు. దేశంలోని ఏ నగరంలో లేని విధంగా హైదరాబాద్‌లో 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు, మంచినీటి సరఫరా జరుగుతోందని, మంజీరా, గండిపేటకు తోడు గోదావరి నీళ్లు కూడా తరలిస్తున్నామని తెలిపారు.

క్లీన్ అండ్ గ్రీన్ సిటీ

హైదరాబాద్‌ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చే క్రమంలో డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకువస్తున్నామని, భవిష్యత్తులో హైదరాబాద్ నగరంలో అన్ని ఎలక్ట్రికల్ బస్సులే ఉంటాయని స్పష్టం చేశారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో దట్టమైన అడవులు, జలపాతాలు, టైగర్ ఫారెస్ట్‌లు ఉన్నాయని, రియల్టర్లు ఆయా ప్రాంతాలకు ప్రజలను విరివిగా తీసుకువెళ్లి పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

బిజినెస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం

ప్రజా ప్రభుత్వం బిజినెస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. 'బిల్డ్ నౌ' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేసి నిర్మాణ అనుమతులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసిందన్నారు. రియల్టర్లను, బిల్డర్లను రాష్ట్ర ప్రభుత్వం సంపద సృష్టికర్తలుగా గౌరవిస్తుందని తెలిపారు. "మీ సమస్యలను పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని హామీ ఇచ్చారు. విద్య, వైద్యం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాధాన్యత రంగాలు అని భట్టి విక్రమార్క అన్నారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో ఉచితంగా విద్యను అందించేందుకు ఒక్కో పాఠశాల రూ.25 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నామని, ఇందుకుగాను రూ. 11,500 కోట్ల బడ్జెట్ కేటాయించి టెండర్లు పిలిచామని వివరించారు.

నరెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షో లో ఆకట్టుకున్న పర్యాటకశాఖ స్టాల్

హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన 15వ నారెడ్కో తెలంగాణ ప్రాపర్టీ షోలో తెలంగాణ టూరిజం శాఖ ఏర్పాటు చేసిన స్టాల్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంయుక్తంగా ఈ స్టాల్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాల గొప్పదనాన్ని, సౌందర్యాన్ని ఈ స్టాల్ వేదికగా ప్రదర్శించారు. యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప ఆలయం, పులుల అభయారణ్యాలు, సోమశిల, లక్నవరం, నాగర్జున సాగర్ బుద్ధవనం, భువనగిరి కోట, పాండవుల గుట్ట వంటి ప్రదేశాల ఛాయాచిత్రాల ప్రదర్శనను ఇక్కడ ఏర్పాటు చేశారు. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక సంపద, సహజ సౌందర్యాన్ని సమన్వయంగా ప్రదర్శించిన ఈ స్టాల్ ప్రాపర్టీ షోలో ఆకర్షణీయ కేంద్రబిందువుగా నిలిచింది. స్టాల్‌ను ఆవిష్కరించిన అనంతరం భట్టి విక్రమార్క, కృష్ణారావు స్టాల్‌లోని ఛాయచిత్రాలను ఆసక్తిగా తిలకించారు. పర్యాటకాన్ని ఆర్థిక వృద్ధి యొక్క కీలక శక్తిగా మార్చాలనే ప్రభుత్వ దృష్టిని ఈ ప్రదర్శన ప్రతిబింబించింది. ఈ స్టాల్ తెలంగాణ టూరిజం ఔన్నత్యాన్ని చాటిచెప్పి, అనేక మంది సందర్శకుల దృష్టిని ఆకర్షించింది.హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ప్రభుత్వ వేలంలో ఎకరం భూమి రూ. 177 కోట్లకు అమ్ముడుపోవడం నగర రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో తెలియజేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైటెక్స్‌లో జరిగిన తెలంగాణ నరెడ్కో ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ మహానగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# ఏపీలో మొట్టమొదటి ఏఐ డేటా సెంటర్ కు శంకుస్థాపన

అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ కోరారు. ప్రధాని రాష్ట్ర పర్యటన ఏర్పాట్లపై ఉండవల్లి నివాసంలో నిర్వహించిన మంత్రుల బృందం సమావేశానికి రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ముఖ్యమంత్రి కార్యాలయ సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, పీయూష్ కుమార్, అహమ్మద్ బాబు హాజరయ్యారు.ఈ నెల 16వ తేదీ ఉదయం ప్రధాని మోదీ సున్నిపెంట వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా శ్రీశైలం బయలుదేరి వెళతారు. అనంతరం శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహిస్తారు. తర్వాత శ్రీశైలం నుంచి బయలుదేరి కర్నూలు సమీపంలోని నన్నూరు రంగమయూరి గ్రీన్ హిల్స్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సూపర్ జీఎస్టీ %-%సూపర్ సేవింగ్స్ సభా ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ నిర్వహించే సభలో ప్రధాని మోదీతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ ప్రసంగిస్తారు. సభానంతరం ప్రధాని మోదీ సాయంత్రం కర్నూలు సమీపాన గల ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీ బయలుదేరి వెళ్తారు.కాగా, రాష్ట్రవ్యాప్తంగా సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్‌పై పెద్దఎత్తున నిర్వహించిన ప్రచార, అవగాహన కార్యక్రమాల గురించి మంత్రుల బృందం చర్చించింది. ఈ సందర్భంగా అధికారులు స్పందిస్తూ... ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకూ 98,985 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, వ్యాపార సంస్థలు, ఎంఎస్ఎంఈ, రైతు కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహించామని అధికారులు తెలిపారు. నూతన జీఎస్టీ విధానంవల్ల కలిగే లబ్ధిపై రాష్ట్రవ్యాప్తంగా హాస్పిటల్స్‌లో 22,500 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు.రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... నూతన జీఎస్టీ అమలులోకి వచ్చాక రాష్ట్రంలో ఆటోమొబైల్ సేల్స్ గణనీయంగా పెరిగాయని, ఈ పెరుగుదల 33 శాతానికి పైగా ఉందని చెప్పారు. లగ్జరీ కార్లకు సైతం సెస్సును తొలగించడం వల్ల ఆ విభాగంలో కూడా అమ్మకాలు ఆశాజనకంగా నమోదవుతున్నాయని తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 16 నుంచి 19 తేదీ వరకు జిల్లా కేంద్రాల్లో గ్రాండ్ జీఎస్టీ షాపింగ్ ఫెస్టివల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రుల బృందం కోరింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. విశాఖపట్నాన్ని టెక్నాలజీ హబ్‌గా మార్చే ప్రయత్నంలో భాగంగా కీలక ముందడుగు పడింది. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం నాడు విశాఖ నగరంలో పర్యటించి, రాష్ట్రంలోనే మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం విశాఖ భవిష్యత్ ప్రగతికి నాంది పలకనుందని భావిస్తున్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి. విశాఖ డేటా సెంటర్ల హబ్ గా రూపుదిద్దుకోనుంది. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి నారా లోకేశ్... ఈ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అక్టోబర్ 12వ తేదీన విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(జూూ) కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధిలో భాగంగా నారా లోకేశ్... నాస్ డాక్ లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్(ాఅటఎ ×అటఅఅత్ ాజ్ఞుఎవం ాఅఎత్తవస) నిర్మించబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1,500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను సిఫీ అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(జూూ) సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తూ.. ఎడ్జ్ స్థాయిలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించే అవకాశం కల్పిస్తుంది. భారతదేశంతో పాటు ఆగ్నేయాసియాలోని సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్ లాండ్ వంటి దేశాల మధ్య త్వరితగతిన డేటా ప్రాసెసింగ్ చేస్తూ విశాఖ సీఎల్ఎస్ వ్యూహాత్మక ల్యాండింగ్ పాయింట్ గా పనిచేస్తుంది.నల్లమల పిల్లి" అని ఆయన ఘాటుగా విమర్శించారు. పొరుగు రాష్ట్రాలు కృష్ణా, గోదావరి జలాలను తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో సీఎం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను పరామర్శించేందుకు ఇటీవల కర్ణాటకకు వెళ్లిన రేవంత్ రెడ్డి, అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్‌తో ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు అంశంపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు.

# పేర్ని నానికి అధికారం పోయినా అహంకారం తగ్గలేదు

అని మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్ అయ్యారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మచిలీపట్నం ఆర్‌పేట పీఎస్‌లో పోలీసుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా పేర్ని నాని అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించడం క్షమించరాని నేరమని అన్నారు. కనీస విచక్షణ, వ్యవస్థల పట్ల గౌరవం లేకుండా వీధి రౌడీలా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు.. పీఎస్‌లోకి అక్రమంగా చొరబడటమే కాకుండా వారిని బెదిరిస్తారా అని ప్రశ్నించారు.సిగ్గు లేకుండా తనపై తప్పుడు కూతలు కూస్తున్నారని కొల్లు రవీంద్ర ఫైర్ అయ్యారు. పేర్నినాని విషయంలో తమ వాళ్లను ప్రతిరోజూ కంట్రోల్ చేస్తున్నామని, వాళ్లను గానీ వదిలిపెడితే ఒక్కరు కూడా మిగలరని వార్నింగ్ ఇచ్చారు. నకిలీ మద్యం కేసులో జయచంద్రారెడ్డిదే కీలక పాత్ర అని అన్నారు. జనార్దన్, జయచంద్రారెడ్డి కలిసే కల్తీ మద్యం తయారు చేశారని ఆరోపణలు గుప్పించారు. అందుకే పార్టీ నుంచి కూడా వెంటనే సస్పెండ్ చేశామని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎదుటివారు ఎంతటివారినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. పోలీసులను ఏకవచనంతో సంభోధిస్తూ అవమానించిన పేర్ని నానిపై కఠిన చర్యలు తప్పవని కొల్లు రవీంద్ర అన్నారు."మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని ఒక ప్రజాప్రతినిధా లేక వీధి రౌడీనా?" అంటూ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మచిలీపట్నం ఆర్‌పేట పోలీస్ స్టేషన్‌లోకి పేర్ని నాని అక్రమంగా ప్రవేశించి, పోలీసులను బెదిరించి, అవమానించారని మంత్రి మండిపడ్డారు. వ్యవస్థల పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా, కనీస విచక్షణ మరిచి ఆయన ప్రవర్తించిన తీరు సిగ్గుచేటని విమర్శించారు.పోలీస్ స్టేషన్‌లోకి చొరబడి, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని ఏకవచనంతో సంభోదిస్తూ వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం దారుణమని కొల్లు రవీంద్ర అన్నారు. పేర్ని నాని చర్యలు ఒక వీధి రౌడీని తలపిస్తున్నాయని, ఇది దుర్మార్గమైన చర్య అని అభిప్రాయపడ్డారు. అధికారం పోయినా పేర్ని నానిలో అహంకారం మాత్రం తగ్గలేదని ఎద్దేవా చేశారు. "గల్లీ రౌడీల్లా ప్రవర్తిస్తూ పోలీసులను బెదిరిస్తే చట్టం చేతులు కట్టుకుని కూర్చోదు" అని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి అరాచక శక్తులకు చోటు లేదని స్పష్టం చేశారు. పేర్ని నాని లాంటి వారిని కేవలం రాజకీయాల నుంచే కాకుండా సమాజం నుంచి కూడా బహిష్కరించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు ఇలాంటి చర్యలను చూస్తూ ఊరుకోరని గుర్తుచేశారు.చట్టానికి ఎవరూ అతీతులు కారని, ఈ ఘటనపై పేర్ని నాని కచ్చితంగా చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మంత్రి తేల్చిచెప్పారు. వైసీపీ నాయకుల తీరు ప్రజాస్వామ్య వ్యవస్థలపై దాడి చేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో చట్టాన్ని, పోలీసుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పునరుద్ఘాటించారు.ప్రొటీన్ అధికంగా లభించే పప్పుల సాగును మరింత పెంచాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ఆయన పీఎం ధన్ ధాన్య కృషి యోజన, మిషన్ ఫర్ ఆత్మనిర్భరత కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయడంలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా వాణిజ్య పంటలను మన దేశంలో పండించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చును తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.

# నన్ను అంతం చేయాలని కుట్ర

సంబరాలు సందర్భంగా చోటు చేసుకున్న ఘటనలను ఆక్షేపించారు. తన పైన జరిగిన కుట్ర వెనుక ఉన్న వాస్తవాలు బయటకు వస్తాయని బొత్సా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి.మాజీ మంత్రి బొత్సా సంచలన వ్యాఖ్యలు చేసారు. విజయనగరం అమ్మవారి సంబరాలు సందర్భంగా చోటు చేసుకున్న ఘటనల పైన తీవ్రంగా స్పందించారు. తనను అంతం చేసే కుట్ర పన్నారని సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాకుండా ప్రతిపక్ష నేతను అవమానించాలనే ఆలోచనే ఎక్కువగా కనిపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మవారి ఉత్సవాలకు తాను వస్తున్నానని ముందుగా సమాచారం ఇస్తే కనీస ఏర్పాట్లు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిమాను సంబరం తిలకించేందుకు కేటాయించిన వేదిక కూలటంతో.. తమ పార్టీ ఎమ్మెల్సీ సురేశ్ బాబుతోపాటు మరికొందరికి గాయాలు అయ్యాయని వివరించారు. సిరిమాను ఉత్సవంలో అధికారులు ద్వంద్వ ప్రమాణాలు పాటించారని మండిపడ్డారుగతంలో ఎన్నడూ లేని విధంగా ఉత్సవాల్లో ఆర్భాటం, అహంకారమే తప్ప సంప్రదాయాలకు పెద్దగా విలువ ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వ అధికారులు ఒక్కో ఆఫీసులో ఒక్కో హుండీ పెట్టి వసూళ్లకు పాల్పడ్డారంటూ ఆరోపణలు గుప్పతించారు. పండగ ఏర్పాట్లలో అధికారుల నిర్లక్ష్యం పూర్తిగా కనిపించిందని మండిపడ్డారు. గతంలో పండగ విషయంలో నీతులు చెప్పిన గోవా గవర్నర్ ఎందుకు అభ్యంతరం చెప్పడం లేదని ప్రశ్నించారు. తనకు కేటాయించిన వేదిక కూలిపోవటం పైన పలు ప్రశ్నలు సంధించారు. తనను అవమానించాలనా, లేక అంతమొందించాలనే కుట్రతో చేసారా అంటూ వ్యాఖ్యానించారు. దీని వెనుక ఎవరున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. తనకు జరిగిన అవమానంపై గవర్నర్ కు ఫిర్యాదు చేస్తానన్నారు. కాగా, బొత్సా వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా కొత్త చర్చకు కారణమవుతున్నాయి.వైసీపీ సీనియర్ నేత, ఏపీ శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రత్యర్థులపై సంచలన ఆరోపణలు చేశారు. తనను అంతమొందించేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. ఇటీవల పైడితల్లి సిరిమానోత్సవంలో బొత్స సత్యనారాయణ కుటుంబ సభ్యులు పాల్గొన్న వేదిక కూలిపోయిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఈ ఘటనపై ఆయన స్పందిస్తూ విజయనగరంలో మీడియా సమావేశంలో ప్రత్యర్థులపై ఆరోపణలు చేశారు.వేదిక కూలిన ఘటనపై విచారణ చేపట్టాలని బొత్స డిమాండ్ చేశారు. ఈ విషయంపై గవర్నర్, సీఎంకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. పైడితల్లి సిరిమానోత్సవంలో తన కుటుంబ సభ్యులతో పాటు వైసీపీ నాయకుల కోసం ఏర్పాటు చేసిన వేదిక ఎలా కూలిందని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంలో కలెక్టర్, ఎస్పీకి బాధ్యత లేదా? అని ప్రశ్నించారు.

# మోడీకి గిఫ్ట్‌గా జూబ్లీహిల్స్‌ను ఇవ్వాలి

భాగ్యనగరంలోని 8 జిల్లాల ప్రధాన నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, బూత్ స్థాయి నుంచి సమన్వయం వంటి కీలక అంశాలపై ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టంగా, సమన్వయంతో పనిచేసి బీజేపీ విజయానికి కృషి చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీని గెలిపించి ప్రధాని నరేంద్ర మోదీకి గిఫ్ట్‌గా అన్నారు. రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందన్న పూర్తి నమ్మకం ఉందని భరోసా వ్యక్తం చేవారు. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లోనూ బీజేపీ గెలుస్తుందని, ప్రజలు పార్టీని ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ నగరాన్ని వరల్డ్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పి, విషాదనగరంగా మార్చిందని అన్నారు. ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హైదరాబాద్ నగరంలో అభివృద్ధిని కనుమరుగు చేసిందని, వరదలు, భారీ వర్షాల సమయంలో ప్రజల అత్యవసర అవసరాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా లోపం కనిపించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదు. ప్రధాన మార్గాలు, డ్రైనేజీ వ్యవస్థలు, రోడ్ల నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు.ఇటీవల తెరిచిన మ్యాన్‌హోల్ ప్రమాదాలతో పిల్లలు మృతిచెందిన ఘటనలు చూశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతా రాహిత్యంతోనే రామంతపూర్ లో విద్యుత్ షాక్ కు గురై ఆరుగురు మృతిచెందారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు హైదరాబాద్ నగరాన్ని నిర్లక్ష్యం చేశాయని తెలిపారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మజ్లిస్ తో కలిసేందుకు రెండు పార్టీలు ప్రయత్నం చేస్తున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం జంట నగరాల పరిధిలో నడిచే ఆర్టీసీ బస్సుల్లో ఛార్జీలను పెంచి పేద, సామాన్య ప్రజలపై భారం మోపిందని అన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేశారు. అయినా ఉద్యోగులపై బీఆర్ఎస్ సర్కారు చూపిన కర్కశత్వం తెలంగాణ సమాజం ఇప్పటికీ మరువలేదని, ఆ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆర్టీసీ కార్మికుల ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరుతో ప్రకటనలు చేస్తూనే మరోవైపు బస్సు చార్జీలు పెంచడం దారుణమన్నారు. ఒక చేత్తో ఫ్రీ ఇచ్చి మరో చేత్తో బస్ టికెట్ ధరలు పెంచి సామాన్యులు, పేదలపై భారం మోపడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఇటీవల నగరంలో ముస్లిం ఖబ్రస్తాన్ (శ్మశానవాటిక) ఏర్పాటుకు రక్షణ శాఖ భూములను కట్టబెట్టే ప్రయత్నం చేశారు. ఒకవైపు హిందూ దేవాలయాలను కూలగొడుతున్నారు. హిందువులకు రక్షణ లేకపోవడం బాధాకరమన్నారు.

అఖండ భూమి

ఆదివారం 12-10-2025

## పుష్కరాల పనుల పై అసిస్టెంట్ కమిషనర్ సమీక్ష.






**ఆలమూరు, అక్టోబర్ 11( అఖండ భూమి న్యూస్):**పుష్కరాల పనుల పై అసిస్టెంట్ కమిషనర్ సహాయ కమిషనర్ సత్యనారాయణ సమీక్షించారు.రాబోయే పుష్కరాలకు మండలంలోని అన్ని గ్రామాల దేవాదాయ శాఖ ఆలయాలను అభివృద్ధిలో భాగంగా నిర్దేశించిన పనుల జాబితాను అనుసరించి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సత్యనారాయణ,తనిఖీదారు బాలాజీ రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో గురువారం ఆలయాలను క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి పరిశీలించారు. అలాగే ఆలమూరు మండల దేవస్థానాల కార్యనిర్వహణ కార్యదర్శి మద్దూరి శివరామకృష్ణను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో బి గ్రేడ్ చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంతో పాటు మండల పరిధిలోని సి గ్రేడ్ ఆలయాలు అన్ని ఉన్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పుష్కరాలకు యాత్రికులకు నది పరివాహక ఆలయాలను అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఫణి, డివిజన్ దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం దిశగా ముందడుగు ఇందుకూరుపేట పీఎండీడీకెవై వీసీ కార్యక్రమం ఘనంగా



**దేవిపట్నం, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం ఇందుకూరుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి ఏ సి సి ఎస్) కార్యాలయంలో ప్రధాని ధన్ ధాన్య కృషి యోజన (పి ఎం డి డి కె వై) వీసీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు మాగాపు బాబురావు మాట్లాడుతూ, కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రైతుల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. రైతులలో అవగాహన పెంచడం, పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా చేయడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోళ్ళ చంటిబాబు, దేవిపట్నం సొసైటీ అధ్యక్షుడు కొర్ల చిన్న కొండారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు తైలం గంగాధర్, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, మాజీ మండల ప్రసార కార్యదర్శి జొన్నల శ్రీనివాస్ కుమార్, సొసైటీ డైరెక్టర్లు పల్లపాటి నాగేశ్వరరావు, మడకం శ్రీనివాస దొర, కాళ్ళ సత్యరాజు, శ్రీ పోచమ్మగండి ఆలయ కమిటీ పాలక సభ్యుడు సూరి వెంకటేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కాల భూరయ్య, బీరేటి బ్రహ్మాజీ, పిరుగాని ఏసుబాబు, బూత్ ఇంచార్జ్ కొమరం రామకృష్ణ, పీసా అధ్యక్షుడు కొమరం నాగు, విద్య కమిటీ చైర్మన్ సామర్పు రామకృష్ణ, కుంజం తాతాజీ, పాతాళ పండు, మడకం చిరంజీవి, భాపన్న దొర (పి ఏ సి సి ఎస్), కాంచర్ల పాపారావు, స్టాఫ్ అసిస్టెంట్ ఎం. పుత్రయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగగా, రైతు సంక్షేమ పథకాలపై పాల్గొన్న నాయకులు, అధికారులు విశదీకరణలు అందించారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై ఆసక్తిగా విన్నారు.

## జగ్గంపేటకు చేరుకున్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి కార్తీక మాస మహోత్సవాల ప్రచార రథం

### పోస్టర్ ఆవిష్కరించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్, అన్నవరం మాజీ బోర్డు సభ్యులు కొత్త కొండబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం కార్తీక మహోత్సవాలు 2025 ప్రచార రథం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంతా ప్రచారం చేసుకుంటూ జగ్గంపేట చేరుకుంది. ఈ రథానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, అన్నవరం దేవస్థానం మాజీ బోర్డు సభ్యులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘన స్వాగతం పలికి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ అన్నవరం సత్యదేవుడి కార్తీక మాస మహోత్సవాలు ఈనెల 22వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు అంగరంగ వైభవంగా సాగుతాయని అక్టోబర్ 17వ తేదీ మహా నక్షత్రం శుక్రవారం నుండి నవంబర్ 13వ తేదీ వరకు సత్య దీక్ష మాల ధారణ ఆచరించవచ్చని అన్నారు. నవంబర్ రెండవ తేదీ కార్తీక శుద్ధ ద్వాదశి రోజున రాత్రి 7 గంటల నుండి చెప్పవచ్చు శ్రీ స్వామి అమ్మవార్లకు పంప సరోవరంలో నౌకా విహారయాత్ర నిర్వహించడం జరుగుతుందని నవంబర్ 5వ తేదీ బుధవారం గిరి ప్రదక్షణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాలలో భక్తజనం అందరూ పాల్గొని అన్నవరం సత్యదేవుడు కృపకు పాత్రులవుతారని కొండబాబు తెలియజేశారు.

## జగ్గంపేటలో అందరికీ అందుబాటు ధరలో జీకే లాండ్రీ సర్వీసెస్ అండ్ డ్రైవస్ క్లీనింగ్ ప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట గోకవరం రోడ్డు లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఎస్వీఎస్ అప్పలరాజు కోళ్ల ఫారం లో జీకే లాండ్రీ సర్వీసెస్ అండ్ డ్రై వాష్ క్లీనింగ్ నూతన వ్యాపారాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతులమీదుగాప్రారంభించారు ఈ సందర్భంగా జీకే లాండ్రీ సర్వీసెస్ అధినేత గంజేటి మూలస్వామి మాట్లాడుతూ జగ్గంపేట పరిసర ప్రాంత ప్రజలకు తమ ఖరీదైన వస్త్రాలకు లాండ్రీ సర్వీసెస్, డ్రైవస్ క్లీనింగ్ చేయడం జరుగుతుందని. ప్రారంభ ఆఫరగా 30% డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మీ వస్త్రాలు ఎటువంటి కలర్ షెడ్ లేకుండా, తల తలలాడే మెరుపుతో స్టైలిష్ ఫినిషింగ్ తో మా వద్ద లాండ్రీ చేయబడునని మీ చీరలకు 50 రూపాయల నుండే ఇక్కడ డ్రై వాష్ రోలింగ్ చేయడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, అత్తులూరి నాగబాబు, దాసరి తమన్న దొర, పైడిపాల సూరిబాబు, ముంద్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, పాండ్రంగి రాంబాబు, సర్పంచ్ బచ్చుల నాగరత్నం సుధీర్, రేఖ బుల్లి రాజు, ఉప్పలపాటి బుల్లె బ్బు, యల్లమిల్లి సీఎం, తొట్టిపూడి నాగేశ్వరరావు, బద్ది సురేష్ కనవరెడ్డి రామకృష్ణ, మడక గోవింద్, గేసాల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఇషా చిల్డ్రన్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట రాజమండ్రి రోడ్ లోని ఆంధ్ర బ్యాంకు పక్కన లక్ష్మీ గణపతి షాపింగ్ కాంప్లెక్స్ లో ఇషా చిల్డ్రన్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ ఎం ఆదిలక్ష్మి ఎంబిబిఎస్ ఎండి చిన్నపిల్లల విభాగం కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, డాక్టర్ ఎం ఉదయ్ కాంత్ ఎంబిబిఎస్ ఎండి చిన్నపిల్లల విభాగం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కాకినాడ వారి పర్యవేక్షణలో చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వారు తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి ఎన్ని గంటల వరకు ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కొత్త కొండబాబు, దాసరి తమన్నా దొర, వీరం రెడ్డి కాశీ బాబు, చదరం చంటిబాబు, పాండ్రంగి రాంబాబు, సుంక విల్లి రాజు, య ర బత్తుల గోవింద నాయుడు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయి సాయి, యల్లమిల్లి సీఎం, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ భవన్ స్థలానికి పోతనపల్లి గ్రామ పెద్దల ఆమోదం



**చింతూరు అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతరామరాజు జిల్లా చింతూరు మండలంలోని పోతనపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఏ సి, ఆధ్వర్యంలో, డివిజన్ ఛైర్మెన్ జల్లి నరేష్ నేత్రుత్వంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవలే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఏ సి, చింతూరు డివిజన్ కమిటీ అభ్యర్ధన మేరకు, చింతూరు ఐ టి డి ఏ, పి ఓ, అపూర్వ భరత్ , పోతనపల్లి లో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా స్థలం కేటాయింపు విషయాన్ని పోతనపల్లి గ్రామ సభలో



చర్చించడం జరిగింది. ఆదివాసీ భవన్ కి స్థలం కేటాయింపును పోతనపల్లి గ్రామసభ స్వాగతించి, సంపూర్ణ అంగీకారాన్ని ఆమోదన్ని తెలిపింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఏ సి పోతనపల్లి గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ పెద్ద మడివి బాబురావు, అధ్యక్షులుగా, మడివి రాజయ్య ఉపాధ్యక్షులుగా, మడివి సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా, కార్యదర్శులుగా మడకం కన్నారావు తో పాటు 15 మందితో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏ పి ఏ జె ఏ సి సెంట్రల్ కమిటీ నాయకులు మడివి నెహ్రూ మాట్లాడుతూ.. ఆదివాసీ భవన్ కి స్థలం కేటాయించినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అలానే అమోదించినందుకు పోతనపల్లి గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. అలానే పోతనపల్లి గ్రామ కమిటీ నేత్రుత్వం లో త్వరలోనే ఆదివాసీ భవన్ స్థలం క్లీనింగ్ పనులు మొదలుపెడతామని ఈ కార్యక్రమానికి డివిజనలోని అన్ని మండలాల ఏపీ ఏ జె ఏ సి కార్యకర్తలు, భాగస్వామ్య పక్షాళ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఏ ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారం దారయ్య, జిల్లా సహాయ కోశాధికారి మడకం లక్ష్మణ్, ఉద్యోగ జె ఏ సి జిల్లా నాయకులు తిమ్మ సాయి, ఏ టి ఏ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యామల సుబ్బయ్య, ఏపీ ఏ జె ఏ సి చింతూరు మండల ఛైర్మెన్ పొడియం రామకృష్ణ మరియు పోతనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాలిక ఆరోగ్యం సమాజ శక్తి! గోకవరం హాస్టల్‌లో బాలికల ఆరోగ్య అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ"

**గోకవరం, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్.టి. గర్ల్స్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు ఆరోగ్యం, భద్రత మరియు జీవన నైపుణ్యాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న డా. విఘ్నేశ్వరరావు మాట్లాడుతూ ూ "బాలికల ఆరోగ్యం అంటే కేవలం వ్యక్తిగత అంశం కాదు, అది కుటుంబం మరియు సమాజం ఆరోగ్యానికి పునాది" అని అన్నారు. "ఆరోగ్యవంతమైన బాలిక ూ బలమైన దేశం" డాక్టర్ విఘ్నేశ్వరరావు మాట్లాడుతూ "బాలికల శారీరక, మానసిక అభివృద్ధి కోసం కుటుంబం, పాఠశాల, సమాజం కలిసి పని చేయాలి. బాలికలకు సురక్షితమైన వాతావరణం, సమాన అవకాశాలు, పోషకాహారం, మరియు ఆరోగ్య విద్య అందించడమే నిజమైన సాధికారత" అన్నారు. అలాగే, ఈ రోజుల్లో బాలికలు ఎదుర్కొంటున్న హార్మోనల్ అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి, ఆత్మవిశ్వాస లోపం వంటి సమస్యలను గుర్తించి వాటి నివారణకు నిరంతర మార్గదర్శకత అవసరమని తెలిపారు.

### "యోగా మానసిక, శారీరక సమతుల్యతకు ఆవశ్యకం"

విద్యార్థినులు ప్రతిరోజూ యోగా, ధ్యానం, వ్యాయామం లాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. "యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత, దృష్టి కేంద్రీకరణ పెరిగి చదువుల్లో రాణించవచ్చు. ఆరోగ్యవంతమైన మనసు ఉన్నప్పుడు మాత్రమే బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు" అని తెలిపారు.

### ఆరోగ్య ర్యాలీ సమాజంలో చైతన్యం



ఈ కార్యక్రమం అనంతరం హాస్టల్ వార్డెన్ శోభుడు ఆధ్వర్యంలో విద్యార్థినులు ఒక ఆరోగ్య అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా బాలికల ఆరోగ్య ప్రాధాన్యత, పోషకాహారం అవసరం, మానసిక ఆరోగ్యం, శుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

### వైద్య పరీక్షలు రెండు హాస్టళ్లలో పూర్తి స్థాయిలో

కార్యక్రమం ముగిసిన తర్వాత హాస్టల్ విద్యార్థినులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడినాయి. తదుపరి, సంజీవయ్య నగర్ సాంఘిక సంక్షేమ హాస్టల్‌లోనూ ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి. అనూష, ఎమ్.పి.హెచ్.ఏ.లు పవన్, శ్రీనివాస్,ఆశా కార్యకర్తలు పాల్గొని బాలికల ఆరోగ్య స్థితిని పరిశీలించారు. "బాలికను రక్షించడం అంటే భవిష్యత్తును సంరక్షించడం" సమాజం బాలికల పట్ల దృక్కోణం మారాల్సిన అవసరం ఉందని, వారిని ప్రోత్సహించి విద్యా, ఆరోగ్య రంగాల్లో ముందుకు నడిపించడం ద్వారానే సమాజ ప్రగతి సాధ్యమని





నిర్వాహకులు తెలిపారు. హాస్టల్ వార్డెన్ శోభుడు మాట్లాడుతూ "ప్రతి బాలిక తన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలి" అని చెప్పారు.

## 'ఏజెన్సీ చట్టాలు అమలు చేయండి 1/70 చట్టం ఉల్లంఘనను తక్షణమే ఆపండి: ఆదివాసీల వినతి"



**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా "1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి ూ నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలను వెంటనే కూల్చాలి" అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు. శనివారం వి.ఆర్.పురం మండలంలోని రేఖపల్లి వద్ద తహసీల్దార్ కార్యాలయాన్ని కలసి,



ఆయనకు ఒక వినతిపత్రం అందజేశారు. ఆ వినతిలో ూ మండల పరిధిలో ఇప్పటివరకు ఎన్ని అక్రమ కట్టడాలు గుర్తించబడ్డాయి, వాటిలో ఎన్ని కూల్చబడ్డాయి అనే వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) ప్రకారం వెల్లడించాల్సిందిగా కోరారు."ఏజెన్సీ చట్టాలపై అధికారుల నిర్లక్ష్యం తగదు" కుంజా శ్రీను మీడియాతో మాట్లాడుతూ,"రాజ్యాంగం ఏజెన్సీ ప్రాంతాల కోసం ప్రత్యేక చట్టాలు కల్పించినా ూ వాటిని అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. రెవెన్యూ, పంచాయతీ, ఆర్ అండ్ బి విభాగాలు తమ భూములను నాన్ ట్రైబల్స్ ఆక్రమించుకునేలా కళు ూ మూసుకుని చూస్తున్నాయి" అని తీవ్రంగా విమర్శించారు. ఏజెన్సీలో 1/70 చట్టంను అమలు చేయకపోవడం వలన ఆదివాసుల హక్కులు, జీవనాధారాలు క్రమంగా కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలపై తక్షణ చర్యలు అవసరం" "వీ ఆర్ పురం మండల పరిధిలో ప్రభుత్వ భూములు, పంచాయతీ స్థలాలు, రోడ్డు భూభాగాలు కూడా నాన్ ట్రైబల్స్ చేతిలోకి వెళ్లిపోతున్నాయి. దీని వెనుక కొంతమంది అధికారులు, స్థానిక నేతల నిర్లక్ష్యం కారణమని అనిపిస్తోంది" అని ఆయన అన్నారు. "తక్షణమే అన్ని నాన్ ట్రైబల్ అక్రమ కట్టడాలు కూల్చి, 1/70 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. ఏజెన్సీ చట్టాలను పట్టించుకోని అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి" అని కుంజా శ్రీను డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసినవారు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, ఏ.వి.ఎస్.పి చింతూరు డివిజన్ అధ్యక్షుడు కూర చిట్టిబాబు, మరియు స్థానిక ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## "ఏజెన్సీ చట్టం అమలు చేయకపోతే తీవ్రమైన ఉద్యమం తప్పదు ఆదివాసీల ఐక్యసంకల్పం"

**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా "100% ఉద్యోగ రిజర్వేషన్ ఆదివాసుల హక్కు... ద్రోహాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం" అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను హెచ్చరించారు.శనివారం వి.ఆర్.పురం మండల కేంద్రంలో ఆదివాసి నిరుద్యోగులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ూ జీవో నెంబర్ 3ను సుప్రీంకోర్టు రద్దు చేయడం వల్ల, ఈ సంవత్సరం జరగబోయే 2025 డీఎస్సీ లో ఏజెన్సీ ఆదివాసి నిరుద్యోగులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టం అమలు చేసి ఉంటే, ఈ రోజు ఆదివాసులు ఈ స్థితికి చేరుకునే పరిస్థితి ఉండేది కాదన్నారు.

### "నాన్ ట్రైబల్ నియామకాలు అంటే ఏజెన్సీ చట్టాల మీద దాడి"

జీవో నెంబర్ 3 రద్దు సాకుతో నాన్ ట్రైబల్ ఉపాధ్యాయులను ఏజెన్సీ పాఠశాలల్లో నియమించడం, వలసలను ప్రోత్సహించడం వంటిదే అని కుంజా శ్రీను అన్నారు. "ఇప్పటికే 1/70 చట్టం అమలు సరిగా జరగకపోవడంతో, ఆదివాసి భూములు క్రమంగా నాన్ ట్రైబల్స్ ఆక్రమణలోకి వెళ్తున్నాయి. ఇప్పుడు ఉద్యోగాల పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లోకి వలసలు వచ్చి స్థిర నివాసాలు ఏర్పరుచుకుంటే ూ ఆదివాసుల మనుగడకే ముప్పు" అని ఆయన హెచ్చరించారు.

### "ఆదివాసి అస్తిత్వం కోసం ఐక్యమత్యమే ఆయుధం"

"ఆదివాసి మనుగడ, అస్తిత్వ రక్షణ కోసం పార్టీలకతీతంగా ఐక్యమై పోరాడాలి. ఈ నెల 13న చింతూరు, రంపచోడవరం,



పాడేరు ఐటీడీఏ కార్యాలయాల వద్ద జరగనున్న ముట్టడి కార్యక్రమంను విజయవంతం చేయండి" అని కుంజా శ్రీను పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్యోగాలు భర్తీ చేయాలంటే తక్షణమే షెడ్యూల్ ఏరియా నియామక చట్టం ఏర్పాటు చేసి, ఆదివాసులకే 100% ఉద్యోగ రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ చేశారు. అలాగే ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి స్థానిక ఆదివాసులతోనే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### సమావేశంలో పాల్గొన్నవారు

ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ (ఏ వి ఎస్ పి) చింతూరు డివిజన్ అధ్యక్షుడు కూర చిట్టిబాబు, ఆదివాసి నిరుద్యోగులు ముత్యాల రెడ్డి, బీరపోయిన గౌతం కుమార్, సోదం విశ్వంత్ కుమార్, పాయం కన్నారావు, మడివి తరుణ్, గౌర్రె నితిన్ కుమార్, సోడే దుర్గాప్రసాద్, కురసం ఆదిత్య, సోడే రాజేష్ తదితరులు పాల్గొన్నారు. కుంజా శ్రీను ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# మోడీజీ.. గో బ్యాక్...

ఏపీకి ఇచ్చిన హామీ అమలు చేయడంలో
విఫలమైన కేంద్ర ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఇవ్వాలి..
విభజన హామీలను అమలు చేయాలి..
ఈనెల 15న చేపట్టబోయే మోడీ..గోబ్యాక్..
ని జయప్రదం చేయాలి...
సిపిఐ, సిపిఎం పార్టీల పిలుపు...



**దేవనకొండ అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఏపీకి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన ప్రధాని మోడీ కర్నూలు జిల్లా పర్యటనను వ్యతిరేకిస్తున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు లు తెలిపారు. శనివారం దేవనకొండ మండల కేంద్రం నందు వామపక్ష పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈనెల 16వ తేదీన కర్నూలుకి ప్రధాని నరేంద్ర మోడీ రాకను వామపక్ష పార్టీలుగా త్రీవంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్ని విధాలుగా రాష్ట్రం వెనుకబడిందన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆనాడు పార్లమెంటులో మాట్లాడి, తిరుపతి సాక్షిగా హామీ ఇచ్చి నేడు వారిచ్చిన హామీని మర్చిపోయి ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హెూదా ఇవ్వడం సాధ్యం కాదనడం దుర్మార్గమైన చర్యని అన్నారు. వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడంలో కూడా బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తానని చెప్పి హామీ అమలు చేయడంలో కూడా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది ప్రాణ త్యాగాలతో సాధించిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన బీజేపీ ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమన్నారు. విద్యలో పెను మార్పులు తీసుకురావాలని ఉద్దేశ్యంతో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొని వచ్చిందని, దానివలన విద్య అభివృద్ధి కన్నా విద్య నాశనం అయ్యే విధంగా ఉందన్నారు. కావున నూతన జాతీయ విద్యా విధానం ను రద్దు చేయాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపేస్తానని, చెప్పిన మాట తప్పి నిరుద్యోగులను రోడ్డుమీద పడేశారని వారు మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ద్రోహి నరేంద్ర మోడీ అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోరుకునే వారు అయితే ఈ నెల 16న కర్నూలు జిల్లాకి రాకముందే హామీలను అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలని, లేకపోతే ప్రధాని పర్యటనను రద్దు చేసుకోవాలని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో.. వామపక్ష పార్టీల నాయకులు యూసుఫ్ భాష, అశోక్, వీరాంజి,సూరి, భాస్కర్, రామాంజి, నరేష్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వైద్య శిబిరంలో పలువురు వక్తలు సూచనలు






ఆలమూరు, అక్టోబర్ 11(అఖండ భూమి న్యూస్):కంటి సమస్యల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి వాటిని సంరక్షించుకోవాలని పలువురు వక్తలు సూచించారు. సకాలంలో వైద్య సహాయం పొందితే ఎటువంటి ఇబ్బందులు లేకుండా కంటిని సంరక్షించుకోవచ్చునని వారు అన్నారు. ఆలమూరు మండలం పెదపళ్లలో శనివారం కపిలేశ్వరపురం ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి, ఫ్రీడం ఆయిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని ఫ్రీడం ఆయిల్ ప్రతినిధి అంజలి రజదాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పెదపళ్ల తో పాటు పలు గ్రామాల నుంచి వచ్చిన 206 మందికి ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు నిరంజన్ సత్యనారాయణ మహావీర్ లు కంటి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరిలో 72 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు మరి కొంతమందికి కంటి ఆపరేషన్ చేయించడానికి ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద సత్య శ్రీ మెహర్ ప్రసాద్, ఎంపీటీసీ నెక్కంటి ప్రమీల సూర్య ప్రకాష్ రావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వేణి, కపిలేశ్వరపురం ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంగవరం గ్రామం లో క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డులను పంపిణి చేసిన అధికారులు.



**పుల్లల చెరువు అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం గంగవరం గ్రామ పంచాయితీ లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో వీఆర్వో మా భాష మరియు టిడిపి నాయకులు ఏడుకొండలు రేషన్ కార్డుదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, కార్డుదారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల కోసం చలో రంపచోడవరం అక్టోబర్ 13న ఐటీడీఏ ముట్టడి!



నిరుద్యోగుల న్యాయహక్కుల సాధన కోసం
పెద్దఎత్తున తరలి రావాలని పిలుపు



**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ నిరుద్యోగుల హక్కులు, షెడ్యూల్డ్ ప్రాంత చట్టాల పరిరక్షణ కోసం "చలో రంపచోడవరం" కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 13వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట జరిగే ర్యాలీ మరియు ముట్టడి కార్యక్రమానికి ఆదివాసులందరూ పెద్దఎత్తున తరలిరావాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్, ఆదివాసీ హక్కులు%-%ఉద్యోగాల సాధన కమిటీ సలహాదారు తెల్లం శేఖర్ పిలుపునిచ్చారు. దేవీపట్నం మండలం ఆర్ అండ్ ఆర్ కాలనీ, గొందూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి కమిటీ డివిజన్ ప్రెసిడెంట్ మడి మురళి దొర అధ్యక్షత వహించారు. శేఖర్ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. జీఓ నంబర్ 3ని పునరుద్ధరించి, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో 100 శాతం ఆదివాసీలకు ఉద్యోగాలు భర్తీ చేయాలి. ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ద్వారా తక్షణం తీర్మానం జరగాలని, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం," అన్నారు. అలాగే, 2025 జనరల్ డీఎస్సీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ను సరిగా అమలు చేయకపోవడం వల్ల ఆదివాసీ నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "ఐటీడీఏ బైలా ప్రకారం ప్రత్యేక డీఎస్సీ తక్షణమే ప్రకటించాలని, అలాగే 1/59, 1/70 చట్టాలు, పెసా చట్టం, 2013 పోలవరం భూ సేకరణ చట్టం వంటి షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలు కఠినంగా అమలు చేయాలని" శేఖర్ డిమాండ్ చేశారు. "ఆదివాసీల హక్కులు, చట్టాలు, ఉపాధి అవకాశాల పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమం పూర్తిగా శాంతియుతంగా సాగుతుంది. అందువల్ల ప్రతి ఆదివాసీ ఈ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని ఐక్య శక్తిని ప్రదర్శించాలి," అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కులు%-%ఉద్యోగాల సాధన కమిటీ మండల వైస్ చైర్మన్ చవలం విద్యాసాగర్ దొర, మిర్తివాడ సూరారెడ్డి, మిర్తివాడ సాయి కిరణ్ రెడ్డి, మడకం సూర్యకుమారి, శారపు నవీన్ కుమార్ దొర, మేదే శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆలమూరు ఎస్సై జి నరేష్..



**ఆలమూరు, అక్టోబర్ 11(అఖండ భూమి న్యూస్):**రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆలమూరు ఎస్సై జి నరేష్ సూచించారు.శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.మండలంలోని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగహన పెంచుకుని, మరికొందరికి అవగాహన కల్పించాలన్నారు. చదువుకున్న వాళ్లు కూడా ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. కొరియర్ పేరుతోనూ మోసాలు జరుగుతున్నాయని, చైల్డ్ఫోర్నోగ్రఫీ, డిజిటల్ అరెస్టులు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీట్రాప్, లాటరీల పేరుతోను, డిబెట్ కార్డు మోసాలు, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ తదితర నేరాలకు పాల్పడుతున్నారన్నారు.ఇటీవల సోషల్ మీడియాలోని వాట్సాప్ వేదికగా ఎస్బిఐ,రైతు భరోసా వంటి సేవా కేంద్రాలకు ఏపీకే యాప్ ఇన్స్టాల్ చేసుకుని మీ యొక్క ఆధార్ కార్డు, పాన్ కార్డ్ ను లింక్ చేసుకోవాలంటున్నారని, ఇలా యాప్ లు ఇన్స్టాల్ చేయడం వల్ల మీయొక్క ఫోన్ హ్యాక్ చేసి పర్సనల్ డేటాను దొంగలిస్తూ కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారన్నారు. స్మార్ట్ ఫోన్లు మంచి కోసం ఉపయోగించుకుంటే జీవితం సాఫీగా ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో ఫేక్ ఫొటోలను చూసి ఆకర్షణకులోనై మోసపోకూడదన్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి ఎక్కువగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. బ్యాంకు ఖాతాలకు స్ట్రాంగ్ పాస్వర్డను సెట్ చేసుకుని సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 నెంబరు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్లో **www.cyber-crime.gov.in** ఫిర్యాదులు చేయాలని ఎస్సై సూచించారు.

## హామీ మరిచిన అధికారులు మరోసారి మంటల్లోకి 'ఛలో గొంటువానిపాలెం'!

సీపీఎం ఆగ్రహం వ్యక్తం కొత్త ఉద్యమ
తేదీ త్వరలో ప్రకటన



**రంపచోడవరం, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని గొంటువానిపాలెం రహదారి నిర్మాణం విషయంలో అధికారులు ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడంతో, సీపీఎం మళ్లీ ఉద్యమం పిలుపునివ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు తేదీని త్వరలో ప్రకటిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండ్ల సూరిబాబు తెలిపారు. గురువారం మండలంలోని కేశవరం గ్రామంలో సీపీఎం మండల కమిటీ సమావేశం జరిగింది. పార్టీ సభ్యుడు కుంజం జగన్నాథం అధ్యక్షత వహించారు. సమావేశంలో మాట్లాడుతూ సూరిబాబు "గత నెలలో అధికారులు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం దారుణం. ప్రజా ప్రయోజనాలను విస్మరించిన అధికారుల వైఖరిని సీపీఎం తీవ్రంగా ఖండిస్తోంది," అన్నారు. సెప్టెంబర్ 12న జరిగిన 'ఛలో గొంటువానిపాలెం' ఆందోళనలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీపీఎం నేత లోతా రామారావు పిలుపు మేరకు ఆదివాసీ జేఏసీ, గిరిజన సంఘాలు, రైతులు, వాహన యూనియన్లు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ రోజు ఉదయం నుంచి రాత్రి వరకు రహదారిపై నిరసనలు కొనసాగించడంతో, ఐటీడీఏ పీవో, పోలీస్ ఉన్నతాధికారులు ఆందోళనకారులతో చర్చించి, కాంట్రాక్టర్ ద్వారా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఆందోళనకారులు అప్పట్లో అక్టోబర్ 9 వరకు గడువు ఇచ్చారు. కానీ నిర్ణీత గడువులోపే పనులు ప్రారంభం కానందున, అక్టోబర్ 10న మరో ఉద్యమం చేపడతామని సీపీఎం ప్రకటించింది. అయితే గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో, కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశారు. సీపీఎం మండల కమిటీ తాజా సమావేశంలో మరోసారి "ఛలో గొంటువానిపాలెం" కార్యక్రమం చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని సూరిబాబు వెల్లడించారు. "గిరిజన ప్రాంతాల ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతర పోరాటం కొనసాగిస్తాం. పేదల కోసం సీపీఎం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది," అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సీపీఎం మండల నాయకులు పాండవుల సత్యనారాయణ, కె.దొరబాబు, కె.గంగరాజు, రాంబాబు, టీ.శ్రీను, సింగిరెడ్డి అచ్చారావు, రామరాజు, ఎం.గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆస్వాదించిన తెలుగు యువత అధ్యక్షుడు మేడికొండ రామారావు



**పుల్లల చెరువు అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలో గల చౌటపల్లి ప్రసన్నాంజనేయస్వామివారి గుడిలో శనివారం జరిగిన అనిల్ నాయక్ ,కావేరిబాయి(గ్రామ సర్వేయర్) ఘనంగా జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన తెలుగు యువత అధ్యక్షుడు మేడికొండ రామారావు,, మాజీ సర్పంచ్ బాలునాయక్ , వార్డు మెంబర్ కేతావత్ బాలునాయక్.. పాల్గొన్నారు.

## హాజరైన పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**పుల్లలచెరువు, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మండలకేంద్రమైన పుల్లల చెరువు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1992...1993 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది.పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు లు తెలుపుకున్నారు.తాము పాఠశాలలో చదివిన రోజులను గుర్తుచేసుకున్నారు.తాము చదివిన కాలంలో జరిగిన తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.ప్రస్తుతం వారు ఉన్న వివిధ హెూదాలను,కుటుంబ పరిస్థితులను కలిసి ముచ్చటించుకున్నారు.ఈ సందర్భంగా తమ కు ఆనాడు చదువు నేర్పిన పూర్వ గురువులను ఆహ్వానించారు. గత కొంతకాలంగా మరణించిన తమ బ్యాచ్ కు చెందిన విద్యార్థులకు,మరణించిన గురువులు విజయకుమార్,లింగమూర్తి,సుబ్బయ్య,జిల్లెళ్ళ.చంద్రమౌళిలకు మౌనం పాటించి నివాలు లర్పించారు.ఈ సందర్భంగా పూర్వ గురువులు మాట్లాడుతూ తాము పనిచేసిన కాలంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి,పాఠశాల అభివృద్ధికి పాటు పడ్డామని,ఆనాడు ఏమీ ఆశించకుండా విద్యను అందించామన్నారు.ఆనాడు గ్రామస్థుల సహకారం మరువలేని దన్నారు.ఆనాడు గురువు అంటే గౌరవం ఉండదన్నారు.ఈ నాటికి మీరు మాకు విద్యార్థులేనన్నారు.మీ గురువులుగా మమ్ములను గుర్తుంచుకొని మీ ఆత్మీయ కలయికకు పిలవడం ఎంతో సంతోషంగా ఉందని,మాపై మీకు ఇంకా గౌరవం,అభిమానం ఉండడం హర్షించతగ్గ విషయమన్నారు.మీరు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ గురువులు జాకబ్ జాన్,అల్లూరి రెడ్డి,రామసుబ్బారెడ్డి,రత్నరాజు లను పూర్వవిద్యార్థినీ,విద్యార్థులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.పాఠశాల నుండి బదిలీ పై వెళ్తున్న ప్రధానో ఉపాధ్యాయుడు వై.శ్రీనివాసరెడ్డి ని పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మళ్లీ సందడికి సిద్ధమైన పాపికొండలు మూడు నెలల విరామం తర్వాత విహారయాత్రలకు గ్రీన్ సిగ్నల్



**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవీపట్నం మండలం ప్రకృతి అందాల సోయగాలు, గోదావరి నదీ సుందర దృశ్యాలతో ఆకట్టుకునే పాపికొండల విహారయాత్ర మళ్లీ సందడికి సిద్ధమైంది. గోదావరి వరదల కారణంగా గత మూడు నెలలుగా నిలిచిపోయిన ఈ విహారయాత్రకు టూరిజం శాఖ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దేవీపట్నం నుంచి పాపికొండల వరకు సాగు పడవ యాత్రలు శనివారం నుంచి పునఃప్రారంభం కానున్నాయని అధికారులు ప్రకటించారు. వరద ముప్పు పూర్తిగా తగ్గడంతో పాటు, నదీ ప్రవాహం సాధారణ స్థాయికి చేరుకోవడంతో పర్యాటకులకు సురక్షితంగా విహారయాత్రలు నిర్వహించే ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. పర్యాటకుల భద్రత కోసం పర్యాటక శాఖ, ఆదివాసీ వ్యవహారాల శాఖ, రెవెన్యూ విభాగం సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించి, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించాయి. పడవల పునరుద్ధరణ, లైఫ్ జాకెట్లు, గైడ్ సిబ్బంది, భద్రతా సిబ్బందితో ఏర్పాట్లు సిద్ధమయ్యాయని అధికారులు వివరించారు. గోదావరి తీరం మళ్లీ పర్యాటకుల రాకతో కళకళలాడనుంది. ప్రకృతి ప్రియులు, సాహస విహార యాత్రికులు పెద్ద ఎత్తున పాపికొండలకు తరలివచ్చే అవకాశం ఉందని పర్యాటక వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## దీపావళి సందర్భంగా బాణాసంచా నిల్వ విక్రయ కేంద్రాలని తనిఖీ చేసిన

నాతవరం తాసిల్దార్ ఎస్సై





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి పొందిన అయ్యప్ప ఫైర్ వర్క్ బాణాసంచా విక్రయ కేంద్రాన్ని ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి నాతవరం మండల తాసిల్దార్ వేణుగోపాల్ నాతవరం మండల ఎస్సై వై తారకేశ్వరరావు పరిశీలించారు ఈ సందర్భంగా భద్రత ప్రమాణాలు సక్రమంగా పాటిస్తున్నారా అని అంశంపై తనిఖీలు నిర్వహించడంతోపాటు ప్రమాద పరిస్థితిలో సిబ్బంది తక్షణ స్పందన చూపేలా ఎమర్జెన్సీ డ్రిల్ కూడా నిర్వహించారు జిల్లా ప్రజల భద్రత కోసం బాణాసంచా తయారీ నిల్వ విక్రయ కేంద్రాలు తప్పనిసరిగా అన్ని భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని ఎస్సై వై తారకేశ్వరరావు సూచించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఫైర్ వర్క్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసిన నర్సీపట్నం జనసేన ఇన్ఛార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర శనివారం విజయవాడలో జనసేన పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గంలో పార్టీ విషయాలపై కొద్ది సేపు చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాలని మంత్రి సూచించినట్లు సూర్యచంద్ర తెలిపారు. అనంతరం మంత్రిని సూర్యచంద్ర ఘనంగా సన్మానించారు.

## స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన కు సర్వం సిద్ధం

ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో మూడు కోట్ల 49 లక్షల రూపాయలతో స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన మహెూత్సవం అక్టోబర్ 12వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు భారీ మధ్య తరహా, చిన్న నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన మహెూత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. శనివారం సాయంత్రం మామిడాడలో శంకుస్థాపన చేసే ప్రాంతాన్ని జరుగుతున్న పనులనుఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం, కాండ్రేగుల, గొల్లలగుంట, మర్రిపాక గ్రామాలకు సంబంధించిన 3500 ఎకరాల ఆయికట్టుకు సాగునీరు అందించేందుకు ఈ నీటి పారుదల పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారని అక్టోబర్ 12వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేసి ఈ ప్రాంత రైతులతో సభ నిర్వహిస్తామని అన్నారు.

## పుల్లలచెరువులో క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డును పంపిణీ చేసిన అధికారులు



**పుల్లల చెరువు అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల పరిధిలో గల మహాత్మా గాంధీ సెంటర్లో గల యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాదరావు, గజ్జలి భాస్కర్ రావు. మేడికొండ అనిల్ కుమార్. జనసేన పార్టీ నాయకులు ఆర్మీ బుజ్జి. ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు(బుజ్జి) పుల్లలచెరువు మండల వీఆర్వో కోటేశ్వరరావు టిడిపి నాయకులుకార్డుదారులు పాల్గొన్నారు.

# మౌలిక సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు వైఫల్యం....

సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆరోపణ....



**బూర్గంపాడు అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** గ్రామంలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు కనీసం స్పందించకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలంలోని సారపాక గ్రామంలోని మేడే కాలనీలో రోడ్లు, మురుగు కాలువలు, మంచినీటి సమస్య, విద్యుత్తు సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్యలపై గతంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరరావుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం సైతం ఇచ్చామని గుర్తు చేశారు. మూడు నెలలు అవుతున్న నేటి వరకు కనీస సమస్యల పరిష్కారం కోసం పనులు జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంటనే సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మురుగు కాలువల నిర్మాణంతో విష జ్వరాలు ప్రబరిలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాపినేని సరోజన, ఎస్.కె ఆబీదా, బత్తుల గోపాలరావు, రావులపల్లి వీరయ్య, ధోషణ పెంటమ్మ, రేణుక, స్వరూప, కుమారి, సతీష్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు....

# దోమకొండలో జోనల్ లెవెల్ పోటీలు







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ సబ్ డివిజన్ కేంద్రంలో అర్చరి పోటీలు మెడల్స్ దాత , జిల్లా అధ్యక్షుడు తిరుమల గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దోమకొండ జోనల్ లెవెల్ అండర్ 14, 17 సంవత్సరాల బాలబాలికలకు ఈ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి, మౌర్య ఫిజికల్ డైరెక్టర్ ఆంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ నరేందర్, దోమకొండ బాలుర పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బాపురెడ్డి, బాలకిషన్, నర్సింలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైకోర్టు స్టే కు నిరసనగా అక్టోబర్ 14న తెలంగాణ బంద్

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు కృష్ణయ్య పిలుపు....



**హైదరాబాద్ అక్టోబర్ 11. (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసి, జీవో నెంబర్ 9 ద్వారా చట్టబద్ధత కల్పించేందుకు చేసిన కృషిని అడ్డుకుంటూ హైకోర్టు ఇచ్చిన టేకు నిరసనగా అక్టోబర్ 14న తెలంగాణ రాష్ట్ర బంద్కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చెప్పారు. శనివారం నాడు హైదరాబాదులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బందుకు బీసీల అభ్యున్నతి కోరే అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీల రిజర్వేషన్లను అడ్డుకునేందుకు చేస్తున్న కుట్లను ఆయన తిట్టి కొట్టారు. బిసి రిజర్వేషన్లకు సహకరించకుంటే కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు....

# వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**భువనగిరి అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మున్సిపల్ కేంద్రానికి చెందిన టిపిసిసి నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కంగల్లపల్లి శ్రీవాణి రవికుమార్ ల కుమార్తె విఘ్నిక సహస్ల వివాహం శనివారం నాడు హైదరాబాదులోని పెద్ద అంబర్పేటలో గల నిధి కన్వెన్షన్ హాలులో జరిగింది. ఈ వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి, తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిలు పార్టీ నాయకులతో కలిసి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కొండ వర్సెస్ పొంగులేటి....



ఇతర శాఖలలో జోక్యంతో రాద్ధాంతం....

**హైదరాబాద్ అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** దేవదాయ మంత్రిత్వ శాఖలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకోవడంతో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్య పోటీ రాజకీయాలు నడుస్తున్నాయి. మేడారం పదంలో ఏడు కోట్ల విలువైన టెండర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారని సురేఖ ఆరోపణ. తనకు తెలియకుండా తన మంత్రిత్వ శాఖలో నడుస్తున్న పనులలో ఆయన పెత్తనం ఏంటి అంటూ మంత్రి కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశానని తెలిపారు. నేడు ఢిల్లీకి వెళ్ళనున్న మంత్రి సురేఖ. మొన్న పొన్నం వర్సెస్ అడ్లూరి, నేడు కొండ వర్సెస్ పొంగులేటి. వారం వ్యవధిలో నలుగురు మంత్రుల మధ్య వివాదాలు. తరచూ మంత్రుల కోరుతూ అధిష్టానానికి ఎదురవుతున్న తలనొప్పులు. వివాదాలను వెంటవెంటనే పరిష్కరిస్తున్న, వెంటనే పుట్టుకొస్తున్న కొత్త వివాదాలతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆగ్రహం.

# నేడు తుంగతుర్తి కి ముఖ్యమంత్రి రాక....



**తుంగతుర్తి అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి, సూర్యాపేట, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా ఆదివారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగతుర్తికి రానున్నట్లు ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, తదితరులు హాజరవుతారని చెప్పారు....

# మృతుని పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మందుల....



**చౌలిగౌరారం అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** నల్లగొండ జిల్లా చోవలి గౌరారం మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన శానాల యుగేందర్ రెడ్డి కుమారుడు విక్రమ్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ శనివారం నాడు యుగేందర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుమారుడు విక్రమ్ రెడ్డి పాతివదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 9 అమలు కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించనున్న ప్రభుత్వం



**హైదరాబాద్ అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, శాసనమండలిలలో ఏకగ్రీవ తీర్మానం చేసి, తీసుకువచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. హైకోర్టు ఆర్డర్ కాపీ విడుదల కాగానే దానిని అధ్యయనం చేసిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమ్ములు నువ్వు నిలిపివేస్తూ, హైకోర్టు స్టే ఇచ్చిన సంగతి పాటలకు తెలిసిందే. దీనిపై ప్రత్యేక లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని, హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసే, ఎన్నికల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ఈ మేరకు సీనియర్ కౌన్సిల్ తో వాదనను వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యోచిస్తున్నట్లు సమాచారం. సోమవారం నాడు పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నామని సంకేతాలు ప్రకటించే అవకాశాలను ప్రకటించనున్నారు. ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైనందున హైకోర్టు జోక్యం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ప్రధానంగా వాదించే అవకాశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పులకు అనుకూలంగా జనాభా అనంకాలపై సర్వే నిర్వహించి, బీసీ జనాభా 57.6% ఉన్నందున 42 శాతం రిజర్వేషన్లను కల్పించామని ప్రభుత్వం వాదించే అవకాశం ఉంది. దీనికి అనుగుణంగా రిజర్వేషన్ల పరిమితిని సవరిస్తూ, చట్టం తీసుకువచ్చిన విషయాన్ని కూడా కోర్టు దృష్టికి తీసుకు వెళ్లే అంశం ఉంది. రిజర్వేషన్ల జీవో 9 ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన బి మాధవరెడ్డి, మరొకరు సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు, రిజర్వేషన్లకు సంబంధించిన హైకోర్టు ఇచ్చిన తీర్పై ఎవరైనా అప్పిలు దాఖలు చేస్తే, తమ వాదన వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వరాదని కెవియట్ ద్వారా సుప్రీంకోర్టును కోరారు....

# ఏట మధుకర్ మరణానికి కారణమైన వారిని శిక్షించాలని బీజేపీ శ్రేణుల రాస్తారోకో







**బెల్లంపల్లి అక్టోబర్ 11(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ఆధ్వర్యంలో శనివారం బీజేపీ వేమనపల్లి మండల అధ్యక్షులు మధుకర్ ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ కాంటా చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ...ఏట మధుకర్ పై కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసులు పెట్టిపించి మనో వేదనకు గురి చేయడం వల్ల ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు.కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి,పోలీసు వారి ఒత్తిడి వల్లనే ఆత్మహత్య చేసుకున్నారన్నారు.అతను చనిపోయే ముందు సూసైడ్ నోట్ రాసుకోవడం జరిగిందని,ఆ సూసైడ్ నోట్ లో రుద్ర భట్ల సంతోష్,చింత కింది కమల గాలి మధు కారణం నా చావుకు వీళ్లే కారణం అని రాసుకున్నాదన్నారు.వారిని ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం దారుణమన్నారు.నీల్వాయి ఎస్ఐ ఒత్తిడి కూడా అధికంగా ఉండడం వల్లనే మధుకర్ ఆత్మహత్య చేసుకున్నట్లు ఆరోపించారు.ఆదివారంలోగా వారిని అరెస్టు చేయని యెడల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంను ముట్టడిచేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుని రాజుల అరవింద్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్ సీనియర్ నాయకులు దూది ప్రకాష్ ఏర్పుల రాజయ్య జీదుల రాములు వడ్నాల స్వామి తాండూరు మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొమాస కమల జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి కోడి సురేష్ పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్ ఏర్రోజు శ్రీనివాస్ షేక్ గౌస్ బాబా శాంతమ్మ తోటపల్లి ఓం సాయి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు...

# పాడి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మదర్ డైరీ పాలకవర్గం

నాలుగు నెలలు, ఎనిమిది బిల్లులను చెల్లించకపోవడంలో ఆంతర్యం ఏమిటి....

పాలసీతాలీకరణ కేంద్రం ముందు ఏఐకేఎంఎస్ ఆందోళన....





**ఆలేరు అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** కరువు కాలంలో పశుగ్రాసం లేని కష్టకాలంలో కూడా గ్రామీణ ప్రాంతాలలో రైతులు పాలపై ఆధారపడి, తమ అవసరాలను తీర్చుకుంటున్నారని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని పాలసీతలికరణ కేంద్రం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పాడి రైతుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మదర్ డైరీ పాలకవర్గం రైతులను గత నాలుగు నెలలుగా ఇబ్బందులకు గురిచేస్తూ, 8 బిల్లులు చెల్లించడం లేదని అన్నారు. మదర్ డైరీలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. మదర్ డైరీ చైర్మన్, పాలకవర్గం లోని కొంతమంది లక్షల అవినీతికి పాల్పడిన ఫలితంగానే మదర్ డైరీ లక్షల రూపాయల అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. పాలకవర్గం చేసిన తప్పిదాలకు పాల రైతుల ఉత్పత్తులతో పోగుచేసిన ఆస్తులను సైతం అమ్మే దుస్థితికి తీసుకువచ్చారని ఈ సందర్భంగా ఆయన పాలకవర్గం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మదర్ డైరీ పాల రైతులకు వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి, సంస్థలో జరిగిన అవినీతి, అక్రమాలను అరికట్టి, మదర్ డైరీ ని రక్షించాలని డిమాండ్ చేశారు. మదర్ డైరీలో పనిచేస్తున్న ఉద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించాలని ఈ సందర్భంగా వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పాలసీతలీకరణ కేంద్రం మేనేజర్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, కొలనుపాక పాల సంఘం చైర్మన్ మామిడాల సోమయ్య, ఇక్కుర్తి పాల సంఘం చైర్మన్ చీరబోయిన రాజయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు మారుజోడు సిద్దేశ్వర్, ఇక్కిరి శ్రీనివాస్, మామిడాల బాల మల్లేష్, కళ్లెపు చంద్రయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, బహుపేట మాజీ పాల సంఘం చైర్మన్ భూషే శ్రీశైలం, నాయకులు పంజాల మురళి, కులంపాక పాల సంఘం డైరెక్టర్ పోతు ప్రవీణ్, బుడిగే లక్ష్మయ్య, వడ్డేపల్లి సాయి, ఎండి జహంగీర్, వంగాల మధుసూదన్ రెడ్డి, బుడుగే ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు....

# పెండింగ్ బిల్లులను పాడి రైతులకు వెంటనే చెల్లించాలి





నష్టాల్లో కూరుకుపోయిన మదర్ డైరీ కి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి....

పాడి రైతు సంఘం నాయకులు కొండల్ రెడ్డి డిమాండ్....

**ఆలేరు అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** పార్టీ రైతులకు పెండింగ్లో ఉన్న బకాయి బిల్లులను వెంటనే చెల్లించి, నష్టాల్లో కోల్పోయిన మదర్ దేరి మనుగడ కోసం ప్రభుత్వం 70 కోట్ల రూపాయల గ్రాంట్ ప్రకటించి ఆదుకోవాలని పాల రైతుల సంఘం నాయకులు భోల్ల కొండలరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదర్ డైరీ సంస్థకు పాలు పోస్తున్న రైతులకు ప్రస్తుతం ఏడు బిల్లులు పెండింగ్లో ఉండడం వలన, పాడు రైతులు తమ కుటుంబాలను పోషించుకోవడం, పశుపోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో లీటర్ పాలకు నాలుగు రూపాయల ఇన్సెంటు ఉన్నదని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాడి రైతులకు ఐదు రూపాయల ఇన్సెంటివ్ అందిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వెంటనే పాడి రైతులకు ప్రకటించిన ఐదు రూపాయల ఇన్సెంటివ్ తో పాటు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మదర్ డైరీ సంస్థ అప్పుల్లో కోల్పోయిందని, డైరీ ఆస్తులను అమ్మాలని చూస్తున్నారని ఆరోపించారు. మదర్ డైరీ నష్టానికి కారణం రైతులు కాదని స్పష్టం చేశారు. మదర్ డైరీ నష్టానికి పాలకవర్గాలు చేసిన తప్పిదాలే కారణమని అన్నారు. రైతుల కష్టార్జితంతో ఆస్తులను కూడా పెట్టారని చెప్పారు. పాలకవర్గాలు రైతుల ఆస్తులపై జల్సాలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్టోబర్ 13న ఆలేరు పాలసీ తల్లి కన్నా కేంద్రంలో జరిగే పాడు రైతుల రౌండ్ టేబుల్ సమావేశానికి రైతులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాడి రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నరసింహులు, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, యాదగిరిగుట్ట మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, సిపిఐ నాయకులు చెక్క వెంకటేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, జూలుకుంట్ల రామ్ గోపాల్ రెడ్డి, కొలనుపాక పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ మామిడాల సోమయ్య, ఇక్కుర్తి పాల సంఘం చైర్మన్ చీరబోయిన రాజయ్య, సిపిఐ నాయకులు గొట్టిపాముల రాజు, తదితరులు పాల్గొన్నారు.....

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య....





**ఆలేరు అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన నిర్గొండ ఉపేందర్ గౌడ్ హైదరాబాదులోని నాగారంలో నూతనంగా నిర్మించుకున్న, తన గృహప్రవేశ కార్యక్రమం శనివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని ఉపేందర్ గౌడ్ కుటుంబ సభ్యులను అభినందించారు, అనంతరం హైదరాబాదులోని నిధి కన్వెన్షన్ హాలులో భువనగిరి పట్టణ కేంద్రానికి చెందిన టిపిసిసి నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్ సోదరుడి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# సుప్రీంకోర్టు జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం సాధించిన యశ్వంత్....





**ఆలేరు అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి నంద దీపం వెంకటేష్ కుమారుడు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా యశ్వంతును సర్వాయి పాపన్న మోకు దెబ్బ, గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రుడు వెంకటేష్ కుమారుడు యశ్వంత్ నిరుపేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టసుఖాలను ఎదుర్కొని, ఉన్నత న్యాయస్థానంలో ఉద్యోగం సంపాదించడం గ్రామానికి గర్వనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం సిద్ధులు, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, నందదీపం భూమలింగం, చిలుకూరి రవీందర్ రెడ్డి, జన్నె బాలరాజు, ఆకుల శ్రీలత, నాగు శ్రీధర్ రావు, స్వామి, రఘుపతి రెడ్డి, రాములు, కొండల్, రుక్మిణి, చంద్రశేఖర్, వెంకటేష్, అత్యుతరావు, మధుసూదన్ గుప్తా, ప్రభాకర్ రావు, శ్రీధర్, స్నేహ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొని యశ్వంత్ ను అభినందించారు....

# 50% రిజర్వేషన్లు దాటకుండా స్థానిక సంస్థల ఎన్నికలను జరుపుకోవచ్చు.....

స్థానిక సంస్థల ఎన్నికలపై, ఎన్నికల సంఘానికి సూచించిన హైకోర్టు....



**హైదరాబాద్ అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు 50 శాతం రిజర్వేషన్లు దాటకుండా, సంస్థల ఎన్నికలను జరుపుకోవచ్చని తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 9 పై స్టేను ఇటీవల హైకోర్టు విధించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సమగ్ర తీర్పు కాపీని శుక్రవారం అర్ధరాత్రి న్యాయస్థానం విడుదల చేసింది. సుప్రీంకోర్టులో ఉన్న నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఎన్నికలు నిర్వహించుకోవాలని ఎన్నికల సంఘానికి సూచించింది. పెంచిన 17 శాతం రిజర్వేషన్లను ఓపెన్ కేటగిరి గా ప్రకటిస్తూ, రీ నోటిఫికేషన్ ప్రకటిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ విషయంలో జోక్యం చేసుకోవాలని, ఎన్నికలు నిలిపివేయాలనే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. జీవో మార్పులు మాత్రమే ప్రతిపాదిస్తున్నామని హైకోర్టు చెప్పింది.....

# స్వదేశీ వస్తువులు వాడండి అని చెప్పే ప్రభుత్వం కల్లుగీత వృత్తిని ఎందుకు ప్రోత్సహించరు

## కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం.వి.రమణ..



**అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కల్లుగీత కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకట్ గౌడ్ అధ్యక్షతన ఆర్ఎంబి కార్యాలయంలో శనివారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. దేశీయ వస్తువులనే వాడండని ప్రధాని మోడీ చెబుతున్నారని ప్రకృతి పానీయం నీరా , కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని రమణ అన్నారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని అన్నారు. ఇన్ని ఏండ్ల లో కేంద్ర బిజెపి సర్కార్ ఒక్క పథక మైనా గీత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిందా అని ప్రశ్నించారు. తామే పెంచిన జిఎస్టిని తగ్గించి ప్రజలు పండుగ చేసుకోండని ప్రధాని అంటున్నారు.నిరుపేదలైన వారందరికీ ఇంటికి 20 లక్షలు ఇవ్వండి అప్పుడు సంబరంగా పండుగ చేసుకుంటామని అన్నారు.స్వయం సహాయక సంఘాల సభ్యులని కోటీశ్వరులను చేస్తామంటున్నారు. కల్లుగీత సొసైటీ సభ్యులు స్వయం పోషకంగా జీవిస్తున్నారు. కదా వీరి గురించి ఎందుకు ఆలోచించరని వారు ప్రశ్నించారు. వృత్తిని ఆధునికరించి,నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతీ యువకులకు ఉపాధి కలిగించే ఆలోచన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి సిరిపురం రమేష్ మాట్లాడుతూ. వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని. పెండింగ్ ఎక్స్‌గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలన్నారు.చెట్ల పెంపకానికి సొసైటీ కి ఐదు ఎకరాల చొప్పున భూమి ఇచ్చి హైబ్రిడ్ తాటి ఈత వనాలు పెంచాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనంలో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని ప్రతి జిల్లాలో ఈ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,కల్తీ కల్లు పేరు తోటి కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని రైతు బీమా తరాలోనే గీత కార్మికులందరికీ గీతన్న భీమా ను అమలు చేయాలని అన్నారు,జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకట్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 19 న కల్లు గీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవలు నిర్వహించి, అన్ని మండల మహాసభలు నిర్వహించి నవంబర్ 11న జిల్లా మహాసభ నిర్వహిస్తామని, ఈయొక్క మహాసభల్లో కల్లు గీత కార్మికులు గౌడ సోదరులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్,రవీందర్ గౌడ్ శంకర్ గౌడ్,మోహన్ గౌడ్, కార్యదర్శులు రమేష్ గౌడ్, రాజా గౌడ్,కమిటీ సభ్యులు స్వామి గౌడ్,హనుమ గౌడ్ కృష్ణ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీని వెంటనే అమలు చేయాలి....




## పద్మశాలి సంఘం డిమాండ్....

**ఆలేరు అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** చేనేత రుణమాఫీని వెంటనే అమలు చేయాలని పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బేతి రాములు, ప్రధాన కార్యదర్శి బింగి నరసింహులు డిమాండ్ చేశారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం నేతనుల సంక్షేమం కోసం వెయ్యి కోట్ల రూపాయల కేటాయించామని గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో ఇలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. చేనేత కళాకారులకు వ్యక్తిగత రుణాలు మాఫీ చేశామని ప్రభుత్వం అసత్య ప్రచారాలు చేసుకుంటున్నదని మండిపడ్డారు. గత ఏడాది సెప్టెంబర్ 9న హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఐ ఐ హెచ్ టి ప్రారంభోత్సవంలో రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు చేనేత వ్యక్తిగత రుణాలు 33 కోట్ల రూపాయలను మాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించిన ఆయన మాఫీ చేస్తామని సభలోనే ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన వ్యక్తిగత రుణమాఫీ ఏ ఒక్కరికి రూపాయి కూడా కాలేదని తెలిపారు. చేనేత అభయ హస్తం పథకం అంటూ నేతన్న భరోసా కింద సంవత్సరానికి చేనేత కళాకారుడు 18000, అనుబంధ కళాకారులు 6000 రూపాయలు జమ చేస్తున్నారని చెప్పారు. చేనేత కళాకారులు జమ చేసిన వాటిని రెండు తపాలుగా తొమ్మిది వేలు, మూడువేల రూపాయలను నేతన్నల ఖాతాలలో జమ చేస్తామని చెప్పి, ఆరు నెలలు గడిచిన ఇచ్చిన హామీ అమలు కాలేదని ఆరోపించారు. వ్యవసాయం తర్వాత రాష్ట్రంలో అతిపెద్ద గ్రామీణ చేనేత వ్యవస్థపై ఇంత చిన్నచూపు ముఖ్యమంత్రికి తగదని అన్నారు. గత నాలుగు, 5 రోజుల క్రితం మరో ముగ్గురు చేనేత కళాకారులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చేనేత కళాకారుల రుణమాఫీని అమలు చేసి, నూతన రుణాలను షరతులు లేకుండా ప్రతి చేనేత కళాకారులకు ఐదు లక్షల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా మాజీ కార్యదర్శి ఆడెపు బాలస్వామి, పట్టణ అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, నాయకులు బేతి శ్రీనివాస్, మెరుగు కృష్ణమూర్తి, భోగ సంతోష్ కుమార్, నారాయణ, లక్ష్మీ నరసయ్య, చిట్టిమల్ల జలంధర్, చేనేత కళాకారులు, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి....

## జిల్లా కలెక్టర్ సూచన...



**భువనగిరి అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** ప్రతి సోమవారం నాడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రజావాణి సమస్యను పరిష్కరించుకొని, తమ సమస్యల పరిష్కారం కోసం ముందుకు రావాలని కోరారు...

# క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డుల పంపిణి



**యర్రగొండపాలెం అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని శనివారం రోజు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు క్యూఆర్ కోడ్ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణి చేశారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, కార్డుదారులు పాల్గొన్నారు.

# లోకల్ బాడీ ఎన్నికల్లో బీఎస్పీ పోటీలో ఉంటుంది




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నత్తి జీవన్ బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు కామారెడ్డి ఈసారి జరగబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ పోటి లో ఉంటుందనీ కామారెడ్డి జిల్లా బిఎస్పి అధ్యక్షుడు నత్తి జీవన్ శనివారం తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో లోకల్ బాడీ ఎలక్షన్లలో బి. ఎస్. పి కి ఏనుగు సింబల్ రాలేదు అని అన్నారు. ఇప్పుడున్న రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడి ఏనుగు సింబల్ తీసుకురావడం జరిగింది. క్షేత్రస్థాయిలో బహుజనులకు ఉన్న ఓటు బ్యాంకు దృష్ట్యా జెడ్పిటిసి ఎంపిటిసి స్థానాలలో కామారెడ్డి అసెంబ్లీలో గల ఏడు మండలాలలో మెజారిటీ స్థానాలు బీఎస్పీ గెలుచుకుంటుందని ఒక ప్రకటనలో తెలిపారు..

# నిస్సహాయ వృద్ధురాలికి సిఐ అపన్న హస్తం

## కన్నీరు తుడిచిన ఖాకి చొక్కా...



**యాదగిరిగుట్ట అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట అండర్పాస్ బ్రిడ్జ్ కింద సుమారు 70 సంవత్సరాల స్థానిక వృద్ధురాలు గ్యార నరసమ్మ కళ్ళు కనిపించక, రెండు కాళ్లు, చెయ్యి పనిచేయక పక్షవాతంతో ఇబ్బంది పడుతున్న వృద్ధురాలు చూసిన స్థానిక సిఐ భాస్కరరావు మనసు చలించి, నేనున్నా అంటూ వృద్ధురాలి దగ్గరికి వెళ్లి, తన వంతు సహాయం చేసి, మానవత్వం చాటారు. ఈ సందర్భంగా ఆయన వృద్ధురాలి కన్నీరు తుడిచి, స్థానికుల మన్ననలు పొందారు.....

# సంతకాల సేకరణకు నడుంబిగిద్దాం

## యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

## కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ



**యర్రగొండపాలెం అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల సేకరణకు పార్టీ శ్రేణులు నడుంబిగించాలని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని, వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో వైఎస్ జగన్ 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేయలేక చంద్రబాబు ప్రభుత్వం పీపీపీ విధానంలో ప్రైవేట్‌పరం చేస్తూ వైద్యాన్ని పేదలకు దూరం చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ వైఎస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నేటి నుంచి 45 రోజుల పాటు విస్తృత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అన్ని గ్రామాలు, వార్డుల్లో రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసి సంతకాలు సేకరించాలని సూచించారు. పౌరసమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న మేధావి వర్గాలు, ప్రజాసంఘాలు, వివిధ రాజకీయ పార్టీలను కలుపుకొని సంతకాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గం వివిధ పదవుల్లోని నాయకులు, ఎంపీపిలు, సర్పంచ్ లు, జడ్పీటీసిలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె తాకే సానుభూతి: జనసైనికురాలు పాండా వరలక్ష్మి గిన్నేపల్లి కుటుంబాన్ని పరామర్శించగా





**రంపచోడవరం, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం గిన్నేపల్లి గ్రామంలో శుక్రవారం తారసపడని దుఃఖకర ఘటన చోటుచేసుకుంది. స్థానిక జనసైనికుడు కుంజం బాపన్న దొర అకాల మరణం కుటుంబానికి పెద్ద భయందోళన తీసుకొచ్చింది. ఈ విషాదాన్ని తెలుసుకున్న జనసైనికురాలు పాండా వరలక్ష్మి, వెంటనే బాధిత కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. "మీకు ఏ కష్టం వచ్చినా, జనసేన పార్టీ తరపున మీ కుటుంబాన్ని అన్ని విధాలా మద్దతు ఇస్తాం," అని తెలిపారు. అదేవిధంగా, అనుకోని సంఘటనలలో కుటుంబ పెద్ద అకాల మరణం తీయటంతో, కుటుంబ సభ్యులు శోకంలో మునిగిపోవడం దురదృష్టకరం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసైనికులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని కుటుంబానికి మానసిక మద్దతు అందించారు.

# మంత్రి అచ్చెన్నాయుడిని కలిసిన బీజేపీ నాయకులు



**అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** వై.పాలెం బీజేపీ పార్టీ ఇంచార్జి ఎనుముల నాగేశ్వరావు, బీజేపీ పార్టీ జిల్లా నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంన్నాయుడుని ఆయన క్యాంపు కార్యాలయం మర్యాదపూర్వకంగా కలిశారు....! ఈ మేరకు వారు వెనుకబడిన పశ్చిమ ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గం రైతులకు ఎరువులు, మందులు, రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచి.. వారికి గిట్టుబాటు ధర కల్పించాలని... అలాగే దోర్నాలలో మినీ మిర్చి యార్డు నిర్మించాలని మంత్రిని కోరారు...! ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పిచ్చయ్య, వై.పాలెం బీజేపీ అధ్యక్షుడు సూర్యా నారాయణ, దోర్నాల మాజీ బీజేపీ మండల అధ్యక్షులు సురవరం వీరారెడ్డి, సీనియర్ నాయకులు బాదరయ్య, తదితరులు పాల్గొన్నారు....!

# శరభన్నపాలెం లో ఘనంగా ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది శతజయంతోత్సవం.






**కొయ్యూరు, అల్లూరి జిల్లా అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం శరభన్నపాలెం లో శనివారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా శారీరక ప్రముఖ్ నాగబాబు పర్యవేక్షణలో నిర్వహించిన శతజయంతి ఉత్సవాలకు వక్తగా బి ఎం ఎస్ సంఘటన రాష్ట్ర కార్యదర్శి లోవారెడ్డి, అతిథి అధ్యాపకులు కాశీభట్ల దక్షిణమూర్తి శర్మ హాజరైయ్యారు. అర్ఎస్ఎస్ శత జయంతి ప్రాముఖ్యత సనాతన హిందూ ధర్మాలను వివరించారు. స్త్రీలకు ఇస్తున్న ప్రాధాన్యత తెలిపారు.ఈ కార్యక్రమంలో శరభన్నపాలెం గ్రామ ప్రజలు, మహిళలతో ర్యాలీ నిర్వహించారు. పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్యని కుటుంబాన్ని పరామర్శించిన : కుంభం కృష్ణారెడ్డి!!!



**మునుగోడు/నాంపల్లి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** చండూరు మండలం నెర్మట గ్రామంలో బాణాల ముత్యం రెడ్డి అనారోగ్యంతో మరణించగా,కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కుంభం కృష్ణారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు-ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, ఐఎన్ టియుసి నాంపల్లి మండల మాజీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్,కుంభం కృష్ణారెడ్డి గారి టీం మరియు కాంగ్రెస్ నాయకులు.. తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నికకు బోరబండ కోఆర్డినేటర్ గా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇంచార్జ్ పెద్దగోని మౌనిక గౌడ్ !!



**మునుగోడు/చౌటుప్పల్ అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరగనున్న ఉపఎన్నికకు బోరబండ డివిజన్ కోఆర్డినేటర్ గా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇంచార్జ్ పెద్దగోని మౌనిక గౌడ్ గారిని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీల్ అహ్మద్ గారు నియమించడం జరిగింది. పెద్దగోని మౌనిక గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి గెలుపు కొరకు కృషి చేస్తానని, అదేవిధంగా %చీూఖ×%, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప ఎన్నికల్లో సైనికులుగా పనిచేయాలని మౌనిక గౌడ్ తెలియజేశారు.ఈ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి,యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయభాను చిబ్ గారికి, యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీల్ అహ్మద్ గారికి, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారికి, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ గారికి, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య గారికి, మాజీ ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి గారికి, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి గారికి, చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గారికి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి గారికి మౌనిక గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు..

# కుంభం కృష్ణారెడ్డి ని ఘనంగా సత్కరించిన : గురుపాటి గణేష్, షేక్ ఇస్మాయిల్



**చండూర్ అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** నాంపల్లి తాజా మాజీ సర్పంచ్, మడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిత్యం ప్రజలలో ఉండే ప్రజానాయకుడు మునుగోడు నియోజకవర్గ ముద్దుబిడ్డ కిసాన్ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, గౌరవనీయులు కుంభం కృష్ణారెడ్డి గారిని చాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపి, సార్ మీరు ఉన్నంత పదవులు పొందాలని, నిండు నూరేళ్లు ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని.. ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. తెలిపిన : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు-ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్, నాంపల్లి మండల ఐఎన్ టీయుసి మాజీ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ కుంభం కృష్ణారెడ్డి గారి టీం తదితరులు పాల్గొన్నారు..

# ఆశా వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాల్గవ మహాసభలు జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించారు.లిఈ మహాసభలో నూతన కమిటీని ఉద్దేశించి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి లి సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను నాలుగు కోడ్ రూపంలో తీసుకువచ్చి దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల హక్కులను హరించి వేసిందని అన్నారు. మన హక్కులను కాపాడుకోవాలని సమస్యలను పరిష్కరించుకోవాలన్న పోరాటమే ఏకైక మార్గమని తెలిపారు నా సభలో ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే మూడు సంవత్సరాలు ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు జిల్లాలో అన్ని పోరాట కార్యక్రమాలకు రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. నూతన జిల్లా కమిటీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా సిఐటియు చంద్రశేఖర్ , జిల్లా అధ్యక్షురాలుగా ఇందిర, కార్యదర్శిగా రాజశ్రీ , కోశాధికారిగా మమత, ఉపాధ్యక్షులుగా మంజుల నాగమణి ,అనిత , సహాయ కార్యదర్శులుగా విజయ, లావణ్య ,పల్లవి ,వీరితోపాటు 35 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# మూడో తరగతి నుంచే ఏ పాఠాలు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్కూళ్లలో మూడో తరగతి నుంచే ఏ %శ్రీ% పై పాఠ్యాంశాలను ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. ఫ్యూచర్ వర్క్ ఫోర్స్ను ఏ%×%-రెడీగా మార్చాలని భావిస్తోంది. టీచర్లు ఏ %×% టూల్స్ వాడి పాఠ్య ప్రణాళికలను సిద్ధం చేసేలా ఇప్పటికే ఒక పైలట్ ప్రాజెక్టు చేపట్టినట్లు స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ సంజయ్ కుమార్ తెలిపారు. కాగా కొన్ని సిబిఎస్ఇ స్కూళ్లలో ఇప్పటికే ఏ %శ్రీ%పై పాఠాలు బోధిస్తున్నారు

# బ్రహ్మాజెముడు డ్రాగన్ ఫ్రూట్ కంటే వెయ్యి రేట్లు పోషకాలు, ఔశద గుణాలు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఈ మధ్య కొత్తగావచ్చిన చైనా నుండి దిగుమతి అయిన డ్రాగన్ ఫ్రూట్ కంటే 1000 రెట్లు పోషకాలు, ఔషధగుణాలు కలిగిన అత్యుత్తమ బ్రహ్మాజెముడు పండ్లు ఇవి. ఇవి పొలంగట్లమీద ఫెన్సింగ్ లాగా పెంచుకుని. పండ్లు వచ్చినపుడు తినొచ్చు. పిండినల్లి తప్ప మరే ఇతర కీటకాలు ఆశించవు. మన దేశంలో ఉన్న గొప్ప పండుని ప్రమోట్ చేసుకోవడం చేతగాకే ఇలా ఇతరదేశపు పంటలు వేసుకుంటున్నారు. డ్రాగన్ ఫ్రూట్ కంటే 1000 రెట్లు బి12, ఏ , సి విటమిన్లు కలిగియున్న మన బ్రహ్మాజెముడుని పండించి భారతీయతని కాపాడండి.

# కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభల విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజల సహకరించాలి

## కల్లుగీత కార్మిక సంఘం నాయకుల పిలుపు....




**తుర్కపల్లి అక్టోబర్ 11. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాలుగవ మహాసభలు అక్టోబర్ 28న యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణంలోని ఎస్ఎం రెడ్డి గార్డెన్లో నిర్వహిస్తున్నట్లు కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య చెప్పారు. శనివారం నాడు తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో ఆయన సంఘం నాయకులతో కలిసి మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభల విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారగోని శ్రీరామ్మూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కొండం బాలయ్య గౌడ్, మండల నాయకులు ఎరుకల స్వామి గౌడ్, కర్రె రాజు కుమార్ గౌడ్, నాయకులు కొండం నరసింహులు గౌడ్, పాల బాల్ శెట్టి గౌడ్, పాల జమ్మయ్య గౌడ్, కూరెల్లి రాజాలు గౌడ్, పాల నరసింహులు గౌడ్, సత్తయ్య గౌడ్, చంద్రయ్య గౌడ్, హరీష్ గౌడ్, మార్క మల్లేష్ గౌడ్, కానుగు శ్రీను గౌడ్, బాల్రాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు....

## రైతులకు రాయితీపై శనగలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కే ఈ



**తుగ్గలి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గలి లో స్థానిక రామాలయం గుడి దగ్గర సబ్సిడీ పప్పుశనగ విత్తన పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ పాల్గొని రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. అదేవిధంగా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక నిధులు ఖర్చు చేస్తోందన్నారు. వైసిపి గవర్నమెంట్ లో నిలిచిపోయిన సబ్సిడీ డ్రిప్ పరికరాలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 90% సబ్సిడీతో రైతులకు అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర శాలివాహన మాజీ ఫెడరేషన్ చైర్మన్ మాట్లాడుతూ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు అందజేసి ఆదుకుంటామని తెలిపారు. రైతులు రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతులు పాటించి సేంద్రియ వ్యవసాయం చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి సర్పంచ్ రవి, వెంకటపతి, మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి, టిడిపి మండల కన్వీనర్ తిరుపత నాయుడు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రంగా, వల్ల వెంకటేష్, డీలర్ తిమ్మప్ప యాదవ్, గురుస్వామి, రైతులు వ్యవసాయ అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయానికి శంకుస్థాపన %-% పందిరి మామిడి గ్రామంలో నూతన ఆరంభం



**రంపచోడవరం, అక్టోబర్ 11బీ(అఖండ భూమి న్యూస్)**అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం మండలం, పందిరి మామిడి గ్రామంలో నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రకృతి వ్యవసాయ కార్యక్రమానికి ఘనంగా శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమం రంపచోడవరం కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో నిర్వహించబడింది. ప్రధాన అతిథులుగా రంప పంచాయతీ సర్పంచ్ చదల దేవి, మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి, జిల్లా పరిషత్ సభ్యురాలు పండ వెంకటలక్ష్మి పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ు రసాయనాల ఆధారిత సాగు పద్ధతుల వలన నేల సారధన తగ్గిపోతోందని, పంటల ఉత్పాదకతకు భంగం కలుగుతోందని, అందువల్ల ప్రకృతి వ్యవసాయమే భవిష్యత్తుకు మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు. పర్యావరణానికి అనుకూలంగా, రైతుల ఆరోగ్యానికి మేలు చేసే ఈ విధానం ద్వారా గ్రామీణ జీవనోపాధి బలపడుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు... దేశ శ్రేయస్సే ఆర్.ఎస్.ఎస్. లక్ష్యం



**కాట్రేనికోన అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం గెద్దనాపల్లి గెద్దనాపల్లి గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం జరిగింది. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దేశ రక్షణ కోసం సైనికుల్లా ముందుంటారని, దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం ప్రణంగా పెట్టి ముందుకు వెళ్తారని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రతాప్ రాజ్ ప్రశంసించారు. మరో విశిష్ట అతిథి గ్రంధి నానాజీ మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం ద్వారా, దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం అని అన్నారు. కార్యక్రమమునకు వక్తగా వచ్చిన దత్తాత్రేయ వర్మ 1925లో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్, 2025 విజయదశమి కి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని,ఆర్ఎస్ఎస్ సమాజాన్ని సంఘటిత పరచి, సమాజంలో చైతన్యాన్ని తీసుకువచ్చి ప్రతి వ్యక్తిలో దేశభక్తి భావనను నింపి తద్వారా ఈ దేశాన్ని 'విశ్వ గురువు'గా నిలబెట్టడానికి మనమందరం మనవంతు కృషిని సల్పుతూ కలసి పనిచేద్దాం అన్నారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొలకోటి వెంకటరెడ్డి ఖండ కార్యవాహ నంద్యాల నరసింహమూర్తి సహ కార్యవాహ పొత్తూరి సత్యనారాయణ రాజు పట్ట మట్ట అఖిల్ కుడుపూడి దుర్గాప్రసాద్ గ్రామస్తులు మాతృమూర్తులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని కలిసిన బిజెపి ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరరావు



**యర్రగొండపాలెం అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** శనివారం రోజు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని సంతమాగులూరు గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రగొండపాలెం బిజెపి నియోజవర్గ ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరరావు ఎర్రగొండపాలెం మండలం బిజెపి మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ చౌదరి మంత్రి ని కలిసి నియోజకవర్గంలోని కరెంటు సమస్యలపై అలాగే విద్యుత్ అధికారుల పనితీరుపై ఆయనకు వివరించి చెప్పడం జరిగింది అన్నారు. ఈ విషయాలపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

## శ్రీజనార్ధన స్వామివారిని దర్శించుకున్న అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత అనుశ్రీ దంపతులు.





**ఆలమూరు, అక్టోబర్ 11(అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో ప్రఖ్యాతి పొందిన నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీశ్రీదేవి, భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామివారి ఆలయాన్ని జనసేన పార్టీ రాజమహేంద్రవరం సిటీ ఇన్చార్జ్, అనుశ్రీ ఫిలిమ్స్ అధినేత, ఫిలిం డిస్టిబ్యూటర్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) తన సతీమణి అనురాధదేవితో కలిసి దర్శించుకున్నారు. ఆలయకమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా అనుశ్రీ దంపతులు స్వామి వారికి దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణంలో నెలకొని ఉన్న స్థానిక జనార్ధన స్వామి దర్శనం తమకు ఎనలేని సంతృప్తిని అందించిందని అనుశ్రీ అన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అనుశ్రీ దంపతులకు ఘనంగా సత్కారం జరిగింది. నల్లా వెంకన్న, చల్లా బాబి, వెలుగుబంటి వెంకన్న, అయినవిల్లి శ్రీనివాస్, బొబ్బా రాంబాబు, చిన్నం సుబ్బలక్ష్మి, దారా దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

## 12 కేజీల గంజాయితో వ్యక్తి అరెస్టు

కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ



**అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న 12 కేజీల గంజాయితో పాటు ఒక వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీసులకు ముందస్తుగా అందిన సమాచారం మేరకు చీడిపాలెం జంక్షన్లో తమ సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తుండగా పల్సర్ బైక్ పై 12 కేజీలకు అంజయ్య తో ఇద్దరు వ్యక్తులు వస్తుండగా వారిని తనిఖీ చేయడం జరిగిందన్నారు. అయితే చింతపల్లి మండలం జర్రిగడ్డ గ్రామానికి చెందిన కొర్రా ప్రసాద్, తప్పించే పారిపోగా కుర్ర సోమేశ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని ఆ వ్యక్తి నుండి గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ 62 వేల రూపాయలు ఉంటుందని ఎస్ఐ కిషోర్ వర్మ తెలిపారు

# ఆదివాసీ భవన్ స్థలానికి పోతనపల్లి గ్రామ పెద్దల ఆమోదం.





**చింతూరు అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని పోతనపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఏ సి, ఆధ్వర్యంలో, డివిజన్ ఛైర్మెన్ జల్లి నరేష్ నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవలే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఏ సి, చింతూరు డివిజన్ కమిటీ అభ్యర్ధన మేరకు, చింతూరు ఐ టి డి ఏ, పి ఓ, అపూర్వ భరత్ , పోతనపల్లి లో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా స్థలం కేటాయింపు విషయాన్ని పోతనపల్లి గ్రామ సభలో చర్చించడం జరిగింది. ఆదివాసీ భవన్ కి స్థలం కేటాయింపును పోతనపల్లి గ్రామసభ స్వాగతించి, సంపూర్ణ అంగీకారాన్ని ఆమోదన్ని తెలిపింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జె ఏ సి పోతనపల్లి గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ పెద్ద మడివి బాబురావు, అధ్యక్షులుగా, మడివి రాజయ్య ఉపాధ్యక్షులుగా, మడివి సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా, కార్యదర్శులుగా మడకం కన్నారావు తో పాటు 15 మందితో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏ పి ఏ జె ఏ సి సెంట్రల్ కమిటీ నాయకులు మడివి నెహ్రూ మాట్లాడుతూ.. ఆదివాసీ భవన్ కి స్థలం కేటాయించినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అలానే అమోదించినందుకు పోతనపల్లి గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. అలానే పోతనపల్లి గ్రామ కమిటీ నేతృత్వం లో త్వరలోనే ఆదివాసీ భవన్ స్థలం క్లీనింగ్ పనులు మొదలుపెడతామని ఈ కార్యక్రమానికి డివిజనలోని అన్ని మండలాల ఏపీ ఏ జె ఏ సి కార్యకర్తలు, భాగస్వామ్య పక్షాళ నాయకులు, కార్యకర్తలు, స్థానిక గ్రామాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఏ ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారం దారయ్య, జిల్లా సహాయ కోశాధికారి మడకం లక్ష్మణ్, ఉద్యోగ జె ఏ సి జిల్లా నాయకులు తిమ్మ సాయి, ఏ టి ఏ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్యామల సుబ్బయ్య, ఏపీ ఏ జె ఏ సి చింతూరు మండల ఛైర్మెన్ పొడియం రామకృష్ణ మరియు పోతనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగ పెన్షనర్లను గాలికొదిలిన కూటమి ప్రభుత్వం పెద్దిరాజు ఆగ్రహం వ్యక్తం

### 30 వేల కోట్ల డిఏ%-%డి ఆర్ బకాయిలు పెండింగ్‌లోనూ... హామీలను మరిచిన కూటమిపై వైసీపీ నేత ఫైర్



**గోకవరం, అక్టోబర్ 1బీ (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకపోవడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, పెన్షనర్స్ %ం% రిటైర్డ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యదర్శి కండెల్ల పెద్దిరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గోకవరం మండలంలోని గుమ్మల్లదొడ్డి గ్రామంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దిరాజు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి రెండేళ్లు కావస్తున్నా, ఉద్యోగులు%-%పెన్షనర్ల సమస్యలు తీరడం లేదు. వారి హక్కులను పూర్తిగా గాలికొదిలేసింది," అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నాలుగు డిఏ/డిఆర్‌లు (మహంగాయ భత్యం / జీవన భత్యం) పెండింగ్‌లో ఉన్నాయని, వాటి విలువ సుమారు 30 వేల కోట్ల రూపాయలు అవుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా 11వ పిఆర్సీ చెల్లింపులు అమలు చేయకపోవడం, 12వ పే కమిషన్ ఏర్పాటు చేయకపోవడం, ఐఆర్ (ఇంటెరిమ్ రిలీఫ్) అమలు చేయకపోవడం వల్ల వేలాది ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని చెప్పారు. ఉద్యోగులు ఆందోళనల్లో, పెన్షనర్లు ఆవేదనలో ఉన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా మరిచిపోయింది. ఇది నిమ్మకు నీరెత్తినంత అన్యాయం," అని పెద్దిరాజు మండిపడ్డారు. అలాగే, "11వ పిఆర్సీ ఆరియర్స్ ఇప్పటికీ చెల్లించలేదు. పిఆర్సీ అనంతరం మంజూరు చేసిన డిఏలు కూడా రెగ్యులర్‌లో కలపకుండా నిలిపివేశారు. ఉద్యోగులు, పెన్షనర్లు ప్రభుత్వానికి ఇచ్చిన గడువులు ముగియబోతున్నాయి. త్వరలోనే ఆగ్రహం అగ్నిలా చెలరేగే ప్రమాదం ఉంది," అని హెచ్చరించారు. "ప్రతీ ఉద్యోగి, ప్రతీ పెన్షనర్ తమ బకాయిల కోసం ఉద్యమించాల్సిన సమయం వచ్చింది. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రంలో మరో ఉద్యమానికి నాంది పలకాల్సి వస్తుంది," అని పెద్దిరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పెన్షనర్స్ %ం% రిటైర్డ్ ఉద్యోగుల నియోజకవర్గ అధ్యక్షులు ు నిడదవోలు నియోజకవర్గం నుంచి గోనబోయిన పాండురంగారావు, గన్నవరం నుంచి జోగి రామకృష్ణ, పిఠాపురం నుంచి దువ్వాడ సొల్మానరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం ఉక్కు పాదం



డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబు



### కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణా తరగతులు..

### ప్రమాదాల నియంత్రణ కొరకు పరిశ్రమలు కట్టుబడి ఉండాలి...

### ప్రతి కార్మికుని ప్రాణం ఎంతో విలువైంది.... కాపాడాల్సిన బాధ్యత యాజమాన్యాలదే....

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని డైరెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ వై మోహన్ బాబు స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) ఆధ్వర్యంలో పలు పరిశ్రమల ఉద్యోగులకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ తరగతులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పరిశ్రమలో ప్రతి కార్మికుడు భద్రత పట్ల శిక్షణ పొందేటట్లు యాజమాన్యం శిక్షణ తరగతులు నిర్వహించాలని ఈ తరగతుల వల్ల ప్రమాదాల నివారణ చాలావరకు తగ్గుతుందని ఆయన అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే నివేదికలు ముఖ్యం కాదని అన్నారు. ప్రతి పరిశ్రమ జీరో ప్రమాదాల స్థాయికి చేరినప్పుడే పరిశ్రమ 100% అభివృద్ధి సాధించినట్లు అవుతుందని ఆయన అన్నారు. భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని వారిపై ఉక్కు పాదం మోపుతుందని ఆయన హెచ్చరించారు. ఉద్యోగుల శిక్షణ కొరకు కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదని ఇంటర్నెట్లో భద్రత ప్రమాణాలపై విషయాలు తెలుసుకొని సైతం క్రింది స్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వచ్చని ఆయన అన్నారు. కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వారిని అభినందించారు.

కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు తపస్ సాహ మాట్లాడుతూ .....

నాడు చిన్న వాట్సాప్ గ్రూప్ గా ప్రారంభమైన ఈ సంస్థ నేడు వేల మందితో నడుస్తుందని నిత్యం పరిశ్రమలలో ఎదుర్కొనే సమస్యల పట్ల శిక్షణ తరగతులు నిర్వహిస్తూ పారిశ్రామిక రంగాలలో చేసే ప్రతి ఉద్యోగులకు శిక్షణ లభించే విధంగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. యాజమాన్యం భద్రత ప్రమాణాల విషయాలలో పూర్తిగా సహకరిస్తున్నాయని ఆయన అన్నారు. చిన్న చిన్న ఉద్యోగులతో ప్రారంభమైన ఈ సంస్థ చేసే ప్రతి శిక్షణా కార్యక్రమం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోబిందో %ం% ఆపిటోరియా ఫార్మా ఈ హెచ్ ఎస్ జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, బిఎస్%ం% బి సేఫ్టీ సిస్టమ్స్ చెన్నై రాష్ట్ర అధ్యక్షుడు బి జయ, శంకర్, గ్రాన్యూవల్స్ ఇండియా లిమిటెడ్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ మెట్లపల్లి శ్రీనివాస్,3ఎం జనరల్ మేనేజర్ ఏ సందీప్ కుమార్, వియాష్ లైఫ్ సెన్స్ ఈ హెచ్ ఎస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాంసన్, మరియు కౌన్సిల్ ఆఫ్ ఈ హెచ్ ఎస్ ప్రొఫెషనల్స్ ( సి ఈ పి ) సభ్యులు ఏ సూర్య ప్రకాష్, ఈ తిరుపతి,పి రామకృష్ణ, చంద్రకాంత్, జి జగదీష్, ఏ మురళీకృష్ణ, హరిబుకీయ, తోపాటు సుమారు 72 పరిశ్రమల ప్రతినిధులు ఈ ఒకరోజు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు. ఇలాంటి శిక్షణ తరగతులు నిర్వహించడం వల్ల పరిశ్రమలలో క్రింది స్థాయి వారికి తెలియజేయడానికి ఎంతగానో ఉపయోగపడతాయని శిక్షణలో పాల్గొన్న ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు.

## హైదరాబాదులోస్టేట్ పోలీస్ ప్రథమ వార్షిక సర్వ సభ్య సమావేశం





**సదాశివపేట మండల ప్రతినిధి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాదులోస్టేట్ పోలీస్ ప్రథమ వార్షిక సర్వ సభ్య సమావేశానికి స్టేట్ ప్రసిడెంట్ సమావేశానికి మన ప్రసిడెంట్ ఎల్లయ్య జేనరల్ సెక్రెటరీ మహేష్ ట్రెజరీ శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్ రావు జహంగీర్ మలికార్జున్ లు ఇట్టి సమావేశానికి హాజరైన వారు మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు.

## నంద్యాల జిల్లా ఆంధ్రా ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య కార్యవర్గ సమావేశం..



**నంద్యాల అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్) :** నంద్యాల జిల్లా ఆంధ్రా ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ సమైక్య జిల్లా సమావేశం నంద్యాల జిల్లాలో జరిగినది ఈ సమావేశానికి ఏ పి డబ్ల్యూ జె ఎస్ జిల్లా ఇంచార్జ్ నాగరాజు అధ్యక్షత వహించారు. అతను మాట్లాడుతూ మార్చి నెలలో జరగబోయే రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశానికి ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి దాదాపు 200 మంది విలేకరులతో తగ్గకుండా రావాలని ఆయన తీర్మానం చేశారు. అనంతరం ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉంటేనే మనము ఏదన్న సాధించగలమని .ఇళ్ల స్థలాలు , అక్రిడేషన్లు ఏదైనా గాని అందరూ కలిసికట్టుగా ఉండి సాధించుకోవాలని ఆయన విలేకరులకు తగు సూచనలు చేశారు. మార్చి నెలలో జరగబోవు సమావేశంను విజయవంతం చేయాలని అన్నారు ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఏ పి డబ్ల్యూ జె ఎస్ ఉపాధ్యక్షులు కె.సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి ఎస్.మధు కుమార్, శ్రీనివాసులు ఈ సి మెంబెర్స్ దివ్యా వాణి, సుజాత , రామాంజనేయులు ఇతర పత్రిక లేకరులు పాల్గొనీ ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు

## రోడ్డు వేయిస్తాం : మాజీ ఎంపీ పి.యల్.ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్







**వెల్దుర్తి, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి పట్టణ సమీపంలోని రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జ్ కింద వర్షం కారణంగా ఏర్పడ్డ గుంతలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. భారీ వర్షాల తర్వాత రోడ్డు గుంతలతో దెబ్బతినడంతో ఆర్టీసీ బస్సులు వెల్దుర్తి పట్టణంలోకి రాకుండా హైవేపైనే తిరుగుతున్నాయి. ఈ సమస్యను గమనించిన మాజీ ఎంపీ పి.యల్.ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్, ధోనె ఆర్టీసీ డిపో మేనేజర్‌తో కలిసి ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రజల సౌకర్యం కోసం త్వరలోనే రోడ్డు వేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ...**

"డీఎం విన్నపం మేరకు వెంటనే చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు పనులు పూర్తి చేస్తాం," అని తెలిపారు. అదే విధంగా ఆయన రానితోట వీధి, మందిరం వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్ పనులకు భూమిపూజ నిర్వహించారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

**రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు...**

వెల్దుర్తి రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జ్ కింద ఏర్పడిన గుంతల వల్ల ఆర్టీసీ బస్సులు పట్టణంలోకి రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన మాజీ ఎంపీ పి.యల్.ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్ తక్షణమే స్పందించి ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. డిపో మేనేజర్, అధికారులతో చర్చించి రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సౌకర్యం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

అఖండ భూమి

ఆదివారం 12-10-2025

## జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలి








**అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** వసతిగృహాల్లో మెనూ, విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులు రూపంలో అడిగి తెలుసుకున్న కలెక్టర్శంకరంపేట ఆర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజ్జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వసతిగృహాల్లో నాణ్యమైన మెనూ, విద్యార్థుల ఉత్తమ విద్యా బోధన అందుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం శంకరంపేట ఆర్ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి పీహెచ్ సీలోని హాజరు పట్టికను తెప్పించుకుని పరిశీలించారు. ప్రతి రోజు ఇన్ పేషెంట్లు అవుట్ పేషెంట్లు ఎంత మంది వస్తున్నారు. మందులు అందుబాటులో ఉన్నాయా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని రోగులు చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు, విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులు రూపంలో అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగైన పనితీరు కనపడుతున్నాయని చెప్పారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల వసతి సౌకర్యాలతో పాటు గుణాత్మక విద్య బోధన లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు.అయన వెంట , వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి పట్టణ శివారులో గల మహబూబ్ సాగర్ చెరువు నందు ఒక గుర్తు తెలియని శవం లభ్యం



**సంగారెడ్డి పట్టణ అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** శివారులో గల మహబూబ్ సాగర్ చెరువు నందు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయసు అందాజ 25 నుండి 30 సంవత్సరాలు కలిగి ఉండి, చెరువు నీటిలో తేలి ఉండడంతో, సమాచారం అందుకున్న సంగారెడ్డి పట్టణ పోలీస్ సిబ్బంది వెళ్లి అట్టి గుర్తు తెలియని మగ వ్యక్తిని చెరువు నీటిలో నుండి బయటకు తీసి చూడగా అంటే గుర్తు తెలియని మగ వ్యక్తి హిందూ వలె ఉన్నాడు, అట్టి గుర్తుతెలియని మగ వ్యక్తి చేపలు పట్టుటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడి చనిపోయి ఉండవచ్చు కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడి చనిపోయి ఉండవచ్చు ఇతర ఏదైనా కారణం చేత చనిపోయి ఉండవచ్చు అని, పార్టీ గుర్తు తెలియని మగ వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిసిన యెడల సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వవలసినదిగా సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ స్. రమేష్ గారు తెలిపినారు.

## దానధర్మ ఆధ్వర్యంలో 5 దేవాలయాలకు మైక్ సెట్ లు పంపిణీ



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలంలోని ఐదు దేవాలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన మైక్ సెట్ లను ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శనివారం శరభన్నపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్దల చేతుల మీదుగా ఐదు మైక్ సెట్ లను ఆయా గ్రామాల ప్రజలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డివిడి ప్రసాద్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే గతంలో కార్తీక మాసంలో పలు ఆలయాలకు ధూప దీప నైవేద్యాలు అందించడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించే చర్యల్లో భాగంగా దేవతామూర్తుల విగ్రహాలను పంపిణీ చేయడం, పేదలు వృద్ధులు మహిళలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేయడం, సామూహిక కుంకుమ పూజలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గత మే నెలలో 108 ఆదివాసి జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించి నూతన వధూవరులకు చిన్న జీయర్ స్వామీజీ ఆశీస్సులు అందజేయడం జరిగిందన్నారు.

## ముమ్మిడివరంలో ఆర్.టి.సి బస్టాండ్ కొరకు రిలే నిరాహార దీక్ష

### మాల మహానాడురాష్ట్ర సెక్రటరీ చీకురుమెల్లి రవి కుమార్



**అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** గడిచిన ఐదు సంవత్సరాలనుండి ప్రయాణికులు సరైన బస్టాండ్ లేక రోడ్డు పైన పడిగాపులు కాస్తున్నారు.....ప్రభుత్వంకి సంబందించిన ఆర్.టి.సి బస్టాండ్ ప్రైవేట్ వారు చేతిలో పెట్టడం ప్రయాణికులు పడిగాపులు కాస్తున్నారు..... వెంటనే ముమ్మిడివరం లో ఆర్ టి సి బస్టాండ్ ఏర్పాటు చెయ్యాలి అంటూ మాల మహానాడురాష్ట్ర సెక్రటరీ చీకురుమెల్లి రవి కుమార్ దీక్ష చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు కోసం ప్రయాణికులు కోసం ఎన్ని రోజులు అయ్యిన దీక్ష చేస్తాను... నా ప్రాణం పోయిన సరే ప్రయాణికులు సరైన బస్టాండ్ ఏర్పాటు చేసే వరకు పోరాడుతాను.... అంటూ ప్రభుత్వం కి డిమాండ్ చేస్తున్నాను.....

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి అందజేసిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఈరోజు బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల పాలనలో తెలంగాణ ప్రజానీకానిక ఇచ్చిన భరోసాలను వివరిస్తూ ఇంటిఇంటికి తిరిగారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట నాలుగు ఎకరాల రైతుకు 76,000 బాకీ,రుణమాఫీ రెండు లక్షలు కూడా బాకీ ఉన్నాడని నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ ఒక్కొక్క నిరుద్యోగికి 88 వేల రూపాయల బాకీ ఉన్నారని,విద్యార్థులకు స్కూటీ విద్య భరోసా కార్డు ఐదు లక్షల రూపాయలు బాకీ ఉన్నారన్నారు. ఎవరైనా కాంగ్రెస్ నాయకులు ఏ ఇతర ఎన్నికలలో ఐన తమకు ఓటు వేయాలని అడిగినట్లయితే ముందుగా ఈ బాకీ కార్డును చూపించి ఇవ్వి మొదటగా నెరవేర్చండని నిలదీయాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఆగని మృతుల సంఖ్య ...





ఒకరి తర్వాత మరొకరు మృతి..

నిండు గర్భిణి వడ్డే సువర్ణమ్మ మృతి.

శోకసముద్రంలో ఎస్ బోయిన పల్లె గ్రామస్తులు.

పట్టించుకోని ప్రభుత్వం.. ఇండియన్ గ్యాస్ సమస్త..

గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు.

పట్టించుకోని రెవిన్యూ అధికారులు..

**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్)**: రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబం పై మృత్యు కబలించింది. ఒకరి తర్వాత మరొకరు మృత్యువాత పడడంతో ఎస్ బోయిన పల్లె గ్రామ ప్రజలు అశోకసంద్రంలో మునిగారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం ఎస్ బోయినపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబం ప్రమాదవశాత్తు గ్యాస్ ప్రమాదం జరిగిన ఘటన పాఠకులకు విధితమే. ప్రమాదం జరిగిన వడ్డే నాగరాజు, వడ్డే చరణ్, వడ్డే సువర్ణమ్మ, వీరితోపాటు మరొకరు కనులు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. అయితే వీరికి గ్యాస్ ప్రమాదం నందు పూర్తిగా కాలిపోయి నందువలన కోలుకోలేక నిండు గర్భిణీ వడ్డే సువర్ణమ్మతో పాటు భర్త నాగరాజు, కుమారుడు వడ్డే చరణ్, మృతి చెందారు. వీరు మృతి చెందిన తర్వాత గ్యాస్ ఏజెన్సీ ఎటువంటి బాధ్యత వహించకపోవడంతో మృతుల కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఖర్చుల కింద ఎవరు కూడా ఆర్థిక సహాయం అందించకపోవడంతో ఆ కుటుంబం మరింత కృంగిపోయి వైద్యం సక్రమంగా అందలేదు మృతి చెందినట్లు సమాచారం. అయితే ఇండియన్ గ్యాస్ సంస్థ యాక్సిడెంట్ క్లైమ్ ప్రకటించినప్పటికీ ఆ కుటుంబానికి ఎటువంటి భరోసా ఇవ్వకపోవడంతో కుటుంబ బంధువుల లో ఆందోళన నెలకొంది. రెవెన్యూ అధికారుల నుండి ఎటువంటి సహకారం అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరొకరు పరిస్థితి విషమంగా ఉంది. అయితే అతని ఆరోగ్యం కూడా సహకరించడం లేదని వైద్యులు తెలుపుతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వరుసగా ప్రమాదాలు జరుగుతున్న వినియోగదారులకు ఎటువంటి అవగాహన కల్పించకపోవడంతో మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆడపిల్లలు దేశానికి గర్వకారణం




ఘనంగా జరిగిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం



**విడపనకల్లు అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా విడపనకల్లు మండలంలోని మాలాపురం కేజీబీవీ స్కూల్ నందు శనివారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ మాట్లాడుతూ బాలికల హక్కులను రక్షించడానికి, క్షేత్రస్థాయిలో లింగ అసమానతలను తగ్గించడానికి, బాలికలను విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో సాధి కారతవంతులను చేయడానికి ఐక్యరాజ్యసమితి ముందుకు వచ్చింది అన్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై (లింగ వివక్ష, విద్యా లోపం, ఆరోగ్య సేవలకు అందకపోవడం, బాల్య వివాహం) అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.2012లో తొలిసారి ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిందన్నారు. అప్పటినుండి ఇది బాలికల హక్కుల కోసం పోరాడే దినంగా గుర్తించడం జరిగింది అన్నారు.ఇది బాలికల అభివృద్ధికి, తమ సామర్థ్యాన్ని ప్రదర్శించుకునేందుకు ఒక వేదికగా ఉపయోగపడుతుందన్నారు.బాలికల హక్కులకు ప్రాధాన్యత, వారి నాయకత్వానికి గుర్తింపు, వివక్షలు తొలగింపు, బాలికలకు ధైర్యాన్ని, సమాన అవకాశాలను పెంపొందించడం జరుగుతుందన్నారు. బాలికలకు విద్య, పోషణ, ఆరోగ్యం, రక్షణ, చట్టపరమైన హక్కులు వంటి అంశాల్లో సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష లను తొలగించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలి లని, మహిళా సాధికారత, బాల్య వివాహాల నిర్మూలన, బాలికల భవిష్యత్తుకు మార్గదర్శకంగా కృషి చేయాలన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం ద్వారా బాలికలకు ప్రపంచవ్యాప్తంగా సమాన హక్కులు, అవకాశాలు కల్పించడానికి, లింగ సమానత్వాన్ని అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ అమృతలత, హెల్త్ అసిస్టెంట్ నూర్ మహమ్మద్, ఎం ఎల్ హెచ్ పి శారద, ఏఎన్ఎం హేమలత, జ్యోతి, ఆశాలు పాల్గొన్నారు.

# కబ్జా భూమి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి













### సింగరేణి యాజమాన్యానికి అఖిలపక్ష నాయకుల విజ్ఞప్తి

**బెల్లంపల్లి అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో పద్మశాలి భవన్ గోడను ఆనుకొని ఉన్న సౌత్ క్రాస్ కట్ ఘని భూమిని దేవుడి పేరుతో కబ్జా చేయుట సరైనది కాదని సిపిఐ,కాంగ్రెస్,టిడిపి బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్, అన్ని పార్టీల అఖిలపక్షం భూమి వద్దకు చేరుకొని అక్కడి పరిస్థితులను చూసి వారు మాట్లాడుతూ... పద్మశాలి భవన్ ట్రస్ట్ వారు భూమిలోకి రెండు గేట్లు ఓపెన్ చేసి భూకబ్జాకు పాల్పడుతున్నారని సింగరేణి యాజమాన్యం ఇట్టి భూమిని కబ్జాకి గురి కాకుండా చూడవలసిందిగా ప్రజా ప్రయోజనాలకు ఈ భూమిని ఉపయోగించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు అన్నారు. సిపిఐ,ఏఐటియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ...సింగరేణి ప్రభుత్వ భూములు కబ్జా చేయుటకు రియల్ ఎస్టేట్ మాఫియా పూనుకోవడాన్ని ఖండిస్తూ ఇట్టి భూమిని ఎట్టి పరిస్థితుల్లో కబ్జా కాకుండా అఖిలపక్షంగా డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే వినోద్,అలాగే సింగరేణి యాజమాన్యం ఈ భూమి కబ్జా కాకుండా చూడాల్సిందిగా కోరుతూ,బెల్లంపల్లి కోల్ బేరింగ్ ఏరియా,బెల్లంపల్లి పట్టణంలో 12 గనులు నడిచాయని,ఇందులో కూడా 50% మాత్రమే బొగ్గును తీయడం జరిగిందన్నారు.ఇంకా 50% బొగ్గు అలాగే ఉందని ప్రభుత్వం అలాగే సింగరేణి యాజమాన్యం శ్రావణపల్లి అండర్ గ్రౌండ్ మైన్, ఓపెన్ కాస్ట్ ను ప్రారంభించి ఇక్కడ ఉన్న యువతకు ఉపాధి కల్పించాల్సిందిగా కోరడం జరిగింది.తాజా మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు మాట్లాడుతూ..10 సంవత్సరాల క్రితం సింగరేణి సూపర్ బజార్ దగ్గర పెద్ద గొయ్యి ఏర్పడిందని అందులోంచి వచ్చే నీరు కాలనీలోని నివాసాలలోకి వచ్చి ప్రజలు పడుకో లేని స్థితి ఏర్పడిందని అంతటి ప్రమాదం కరమైనటువంటి ఈ భూమిని కబ్జాదారులు కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ కట్టాలనే ఆలోచన దురదృష్టకరమని వారన్నారు.టిడిపి పట్టణ అధ్యక్షులు మనిరాంసింగ్ మాట్లాడుతూ..ఇది అబెండెడ్ మైన్ అంటే నిషేధిత ప్రాంతం కనుక ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సింగరేణి యాజమాన్యం ఇట్టి భూమిని చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి కబ్జాదారుల నుంచి రక్షించవలసిన అవసరం ఉందని వారన్నారు,సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోగర్ల శంకర్ మాట్లాడుతూ..పద్మశాలి సంఘం పేరుపైన గుడి కట్టి దాని వెనకాలే ట్రస్ట్ పేరుతో ఫంక్షన్ హాల్ కట్టి వ్యాపార దోపిడీకి పాల్పడుతున్నారని,ప్రభుత్వం ఈ భూమి నీ పేద ప్రజలకు పంచవలసిందిగా వారు కోరారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ..పద్మశాలి భవన్ ట్రస్ట్ సభ్యులు ఈ భూమి నీ కబ్జా చేయుటకు తహతహలాడుతున్నారని ఈ కబ్జాని అఖిలపక్షం ముక్తకంఠంతోటి వ్యతిరేకిస్తుంది వారన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరామ్ మాట్లాడుతూ..అఖిలపక్షంగా సింగరేణి యాజమాన్యాన్ని కోరడం జరుగుతుంది పద్మశాలి భవన్ నుండి ఈ భూమిలోకి రావడానికి వేసిన గేట్లను వెంటనే మూసివేయాలని మీరు మూయని యెడల మేమే మూసేస్తామని తక్షణమే వాటిని బంద్ చేయాలని వారు అన్నారు. 31 వ వార్డు టిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ..అన్ని పార్టీలు నాయకులు ఈ కబ్జాకు వ్యతిరేకంగా ఇక్కడికి రావడం కబ్జాను అడ్డుకోవడం ఎంతో సంతోషదాయకమని ఎట్టి పరిస్థితిలో ఈ భూమి సింగరేణి యాజమాన్యం ఆధీనంలోకి కి తీసుకోవాలని లేదా వార్డు లోని పేద ప్రజలకు ఇవ్వాలని వారి కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,బెల్లంపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్, టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ దేవసాని ఆనంద్,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండ చంద్ర మాణిక్యం, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, టిడిపి నాయకులు బి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ జనరల్ సెక్రెటరీ ఆడెపు మహేష్,అఖిలపక్ష నాయకులు గోలేటి రాయలింగు, శనిగరపు రాజేందర్,జంజిరాల మనోహర్,కుమ్మరి శంకర్,ప్రదీప్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు...

## రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**సూర్యాపేట, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** ప్రబుత్వం రిటైర్ట్ ఉద్యోగుల బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని రిటైర్ట్ ఎంప్లాయిస్ బెనిఫిట్స్ సాధన సమితి రాష్ట్ర అధక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ . కో ట య్ ్య , ఎస్.కె.సుబానిలు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 మార్చి నుంచి రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతూ మనోవేదనకు గురై గుండెపోటుతో చాలా మంది విశ్రాంత ఉద్యోగులు మరణిస్తున్నారని వెంటనే ఉద్యోగుల బెనిఫిట్స్ విడుదల చేసి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్7 అందకపోవడంతో పిల్లల వివాహాలు చేయలేక అప్పులు తీర్చలేక సొంత ఇళ్ళు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. శ్రీనివాస్ అనే రిటైర్డ్ ఉద్యోగి గుండె ఆపరేసన్ చేయించుకుంటాను డబ్బులు ఇవ్వాలని అడుగడం బాద కలిగిస్తుందని దాదాపు రిటైర్ ఉద్యోగులందరి పరిస్థితి ఇలాగే ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి గౌరవాధ్యక్షులు ఉపేందర్, గౌరవ సలహాదారు దశరథరామారావు, కార్యదర్శులు కృష్ణమూర్తి, జ్ఞానసుందర్, లింగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట, అక్టోబర్ 11 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం రానున్నారు. దివంగత మాజీ మంత్రి తుంగతుర్తి, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం పాల్గొననున్నారు. తుంగతుర్తి లోని స్థానిక జాతీయ రహదారి 365 వద్ద గల స్టేడియంలో సంతాప సభ జరగనున్నది. ఈ సందర్భంగా శనివారం సూర్యాపేట ఎస్పి నరసింహ సంతాప సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ మాజీమంత్రి రామ్ రెడ్డి 11వ రోజు పురస్కరించుకొని ఆదివారం సంతాప సభ తుంగతుర్తి హెడ్ క్వార్టర్ లో నిర్వహించనున్నారని ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక శాసనసభ్యులు మందుల సామీలు ఇతర క్యాబినెట్ మినిస్టర్లు రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు రానున్నారని ఆయన తెలియజేశారు. ఈ సంతాప సభకు అభిమానులు దాదాపు 50 వేల మంది రానున్నారని అంచనా వేస్తున్నామని దానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ తెలియజేశారు. ఈ సంతాప సభకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నాయకులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించామని తెలియజేశారు. ఆయనతోపాటు దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, గుడిపాటి నరసయ్య,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, గుడిపాటి సైదులు, పోతు భాస్కర్, డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్, ఆర్డిఓ, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559